


# విజయభాను

విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, బుధవారం 03-05-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 193 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# మారనున్న ఉత్తరాంధ్ర రూపు రేఖలు

## నేడు భోగాపురం ఎయిర్‌పోర్టు పనులకు శ్రీకారం
## మధురవాడలో వైజాగ్ టెక్ పార్క్ (ఆదానీ డేటా సెంటర్) శంకుస్థాపన





భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభ సందర్భంగా సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు

## నేడు విశాఖలో సీఎం వైఎస్ జగన్ పర్యటన..

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నేడు విశాఖలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. విశాఖలో అదానీ డేటా సెంటర్, టెక్నాలజీ, బిజినెస్ పార్క్‌లకు సీఎం జగన్, గౌతమ్ అదానీ శంకుస్థాపన చేయనున్నారు. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్, టెక్నాలజీ పార్క్ - రూ.14,634 కోట్ల పెట్టుబడితో అదానీ సంస్థ ఏర్పాటు చేయనుంది. 130 ఎకరాల్లో 200 మెగావాట్ల డేటా సెంటర్, ఇంటిగ్రేటేడ్ పార్క్, స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు కానుంది. ప్రాజెక్ట్-1తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 24,990 మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. కాపులుప్పాడలో మరో డేటా సెంటర్, టెక్ పార్క్‌కు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. కాపులుప్పాడలో రూ.7,210

తరువాయి 2లో..




మధురవాడలోని హిల్ నంబర్ - 4 లో అదానీ గ్రూప్ ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ అండ్ టెక్నాలజీ / బిజినెస్ పార్క్‌కు శంఖు స్థాపన చేయనున్న సందర్భంగా ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. ఈ పరిశీలనలో టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, ఐటి శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐటి, పరిశ్రమల శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రను
# ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతాం

- ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చనున్న జగన్మోహన్ రెడ్డి
- చంద్రబాబువి రాజకీయ శంకుస్థాపనలు
- జగన్మోహన్ రెడ్డివి నిబద్ధతతో కూడిన శంకుస్థాపనలు
- 14 ఏళ్లలో చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రను ఉద్ధరించిందేంటి?
- రజనీకాంత్-చంద్రబాబు విషయంలో మా వాళ్లు మాట్లాడింది వాస్తవమే
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల తన పాలనలో ఉత్తరాంధ్రను ఉత్తిఆంధ్రగా మార్చాడు.. జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చి దిద్దనన్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామాయపట్నం పోర్టుకి, భోగాపురం ఎయిర్ పోర్ట్ కి తానే శంకుస్థాపన చేశానని డబ్బాలు కొట్టుకుంటున్న చంద్రబాబు ఇకనైనా అసత్యాలు మానుకోవాలని మంత్రి హితువు పలికారు. 2019లో ఎన్నికల నోటిఫికేషన్ కు కేవలం నెల రోజులు ముందు శంకుస్థాపన చేసి బాబు చేతులు దులుపుకున్నాడు. భోగాపురం ఎయిర్పోర్ట్ లోని రన్వేకి సంబంధించిన 40 ఎకరాల భూమి కోర్టు వివాదాల్లో ఉండగా ఆయన ఏ విధంగా శంకుస్థాపన చేశాడని అమర్నాథ్ ప్రశ్నించారు. అలాగే రామాయపట్నం పోర్టుకి ఎటువంటి క్లియరెన్సు రాకపోయినా, 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ఏ విధంగా శిలాఫలకం వేశారని ఆయన ప్రశ్నించారు. శిలాఫలకం, తాపీ మేస్త్రి ఉంటే పోర్టు నిర్మాణం జరిగిపోతుందా? అని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. భోగాపురం ఎయిర్పోర్ట్ రన్వేకి సంబంధించిన స్థల

తరువాయి 2లో..

## 24 గంటల్లో కోస్తాంధ్రలో మోస్తరు వర్షాలు.. పలు చోట్ల పిడుగులు పడే అవకాశం

అమరావతి, (విజయభాను న్యూస్) : పశ్చిమ విదర్భ నుంచి కర్ణాటక వరకు కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి ప్రభావం కొనసాగుతున్నట్టు అమరావతిలోని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీనికి అనుబంధంగా కర్ణాటక, తమిళనాడు నుంచి నైరుతి బంగాళాఖాతం వరకు ద్రోణి 1.5 కి.మీ ఎత్తున కొనసాగుతున్నట్టు వెల్లడించింది. దీని ప్రభావంతో రాగల 24గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ తెలియజేసింది. దీనికి తోడు ఒకటి.. రెండు చోట్ల భారీ వర్షాలు కూడా నమోదవుతాయని స్పష్టం చేసింది. అటు రాయలసీమలోనూ చాలా చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపింది. పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పిడుగులు, ఉరుములతో కూడిన జల్లులు పడే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది. దీంతో పాటు చాలా చోట్ల 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉన్నట్టు వాతావరణ కేంద్రం తెలిపింది. మరోవైపు గడిచిన 3.. 4 రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి.

# సీఎం జగన్ పర్యటనకు పట్టిష్టమైన భద్రతా ఏర్పాట్లు

## - నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ





విశాఖపట్నం క్రైమ్ (విజయభాను న్యూస్):రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ పర్యటనలో భాగంగా సుమారు 1300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసామని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ త్రివిక్రమ్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం సాయి ప్రియా రిసార్ట్స్ నందు ఈ బందొబస్తూ లో విధులు నిర్వహించనున్న అధికారులతో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను సందర్శించి, ముందస్తుగా భద్రతా ఏర్పాట్లును సమీక్షించారు.

- ట్రాఫిక్, ఎల్ & ఓ, విభాగాల పర్యవేక్షణకు ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారి నియమించడం జరిగినది.
- మధురవాడ, ఐటీ హిల్స్, హిల్ నం-04 'వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్' శంఖు స్థాపన చేసేందుకు మరియు విశాఖపట్నం ఎం.పి ఎం.వీ.వీ నివాసానికి వెళుటకు గానూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సుమారు 1300 మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగినది.
- బందోబస్తును పలు కేటగిరిలుగా విభజించి, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని పర్యవేక్షణాధికారిగా నియ మించడం జరిగినది.
- ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టడం జరిగినది.
- హెలి ప్యాడ్, పార్కింగు, కాన్వాయ్, ఐ.టి హిల్స్, శిలా ఫలాకాల వద్ద,గౌరవ విశాఖపట్నం ఎం.పి గారి గృహం వద్దా, ప్రముఖ వి.వి.ఐ.పి లకు బందోబస్తు విధులు నిర్వహించే అధికారులు , సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులు గురించి ఇప్పటికే సంపూర్ణ అవగాహన కల్పించి, దిశా నిర్దేశం చేయడం జరిగినది.
- నగరంలో వాహనాల రాక పోకలకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేపట్టేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించామన్నారు.
- హెలిపాడ్ వద్దా మరియు వేదిక వద్దా స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో పరిశీలించడం జరిగినది, ఏ.ఎస్.సి ,ఆర్.ఓ.పి లను నిర్వహిస్తూ ముఖ్యమంత్రి పర్యటించే రహదారులను తనిఖీ చేయడం జరుగుతుంది.
- ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసే ఇతరుల వాహనాలకు వేరు వేరుగా పార్కింగు చేసుకొనే విధంగా పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయడం జరిగినది.
- ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా చర్యలు చేపట్టడం జరిగినది.
- ముఖ్య మంత్రి పర్యటించబోవు ప్రాంతాలలో భారీ వాహనాలు రాకుండా మళ్లింపు చర్యలు చేపట్టడం జరిగినది, ప్రజలు వారికి నిర్దేశించిన ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# అదానీకి లాభం చేకూర్చటానికే "ఐలా" ఏర్పాటు

## – జివిఎంసికి తీవ్ర నష్టం – అదానీకి పూర్తిగా లొంగిపోయిన రాష్ట్ర ప్రభుత్వం

విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : నిబంధానలన్నింటిని బుల్డోజ్ చేసి ఆదానీకి భారీగా లాభాల్ని పోగేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ ఆథారిటీ(ఐలా)ను ఏర్పాటు చేసింది. యిది పూర్తిగా చట్ట విరుద్ధం. దీనివల్ల మహా విశాఖ నగరపాలక సంస్థ వివిధ పన్నులు, చార్జీలు, రుసుముల ద్వారా ఆదానీ స్థాపించబోయే సంస్థల నుండి వచ్చే ఆదాయాన్ని భారీగా కోల్పోనున్నది. అడ్డగోలుగా ఆదానీకి రాష్ట్ర ప్రభుత్వం దోచిపెట్టే చర్యలను సిపిఐ(ఎం) పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. విశాఖలోని రుషికొండ దగ్గరలో ఐటి హిల్–4లో రాష్ట్ర ప్రభుత్వం ఆదానీకి డేటా సెంటర్, 200మెగావాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం పేర సుమారు 130 ఎకరాలు కేటాయించింది. దాదాపు 4వేలకోట్ల విలువ గలిగిన భూమిని కేవలం 130కోట్లకే ధారాదత్తం చేసింది. దీనికి రాష్ట్రప్రభుత్వం మే 3వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. అదానీకి అన్ని విధాలుగా మేలు చేయడానికి జివిఎంసికి తీవ్రనష్టం చేస్తున్నారు. అదానీ సంస్థకు ప్రత్యేకంగా "ఐలా" ఏర్పాటు వల్ల జివిఎంసి భారీగా ఆస్తిపన్ను కోల్పోతుంది. భవనాల నిర్మాణాల ద్వారా వచ్చే బిల్డింగ్‌ప్లాన్ చార్జీలు నష్టపోతుంది. ఖాళీస్థలాల పన్ను, ట్రేడ్‌లైసెన్స్, గ్రంథాలయ సెస్సు, డెవలప్‌మెంట్ చార్జీలు, బెటర్‌మెంట్ మరియు ఇంపాక్ట్ ఫీజులు, అడ్వర్‌టైజ్‌మెంట్ పన్ను, ప్రొఫిషనల్ టాక్స్ తదితర రుసుముల రూపంలో కోట్లాది రూపాయాలు జివిఎంసి నష్టపోతుంది. ఇప్పటికే 130 ఎకరాలకు రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా ఆదానికి భూబదాలయింపు చేయడంతో జివిఎంసికి సుమారు 5కోట్లు నష్టపోయింది.

జివిఎంసి మీద రాష్ట్ర ముఖ్యమంత్రి వత్తిడి తీసుకొచ్చి ఏప్రిల్ 28న జరిగిన కౌన్సిల్ సమావేశంలో "ఐలా" ఏర్పాటుకు ఆమోదం పొందారు. చర్చకు కూడా అవకాశం యివ్వకుండా ఏకపక్షంగా టేబుల్ ఎజెండా పేర ఈ నియంతృత్వ చర్యకు పాల్పడ్డారు.

ఐలా నిబంధనలకు విరుద్దంగా ఐలాను ఏర్పాటు చేశారు. ఒకవేలా గ్రేడ్–3 ఐలా ఏర్పాటు చేయాలన్నా 500 ఎకరాల్లో 500 పారిశ్రామిక యూనిట్లు నిర్మాణం అయి ఉండాలి. యిప్పుడు కేవలం 276 ఎకరాల్లో ఐటీ హిల్–4 మీద "ఐలా" ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు అదానికి మాత్రమే భూమి కేటాయించారు.

"ఐలా" ఏర్పాటు కేవలం ఆదానీ డిమాండ్ మేరకే రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఐటిహిల్–1,2,3లలో ఉన్న పరిశ్రమలకు అవసరం రాని ఐలా ఇప్పుడే కేవలం ఐటీ హిల్–4కే ఏం అవసరం వచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి.

అలాగే పెందుర్తిలో ఉన్న ఆటోనగర్, కంచరపాలెంలో ఉన్న ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లకు ఏర్పాటు చేయని "ఐలా" సంస్థలు అదానీ కంపెనీకే ఎందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈపేర మొత్తం హిల్–4ను పూర్తిగా ఆదానీకి ధారదత్తం చేయడానికేనని తెలుస్తున్నది.ఐలా ఏర్పాటు అనేది వందల చిన్న పరిశ్రమలు నిర్మాణం అయి ఉన్నప్పుడు ఏర్పాటు చేసే సంస్థ. అది కూడా పరిశ్రమలు నిర్మాణం అయి ఉన్నప్పుడు ఏర్పాటు చేసే సంస్థ. అదికూడా పరిశ్రమలకే వర్తించేది. దేశంలో ఇప్పటి వరకు నేడు ఆదానీ కొరకు ఏర్పాటు చేసిన "ఐలా" వంటి సంస్థలు ఎక్కడ లేవు.

అదానీకి కేటాయించిన భూమిగాని లేదా మొత్తం ఐటీహిల్–4లో ఐలా పరిధికి కేటాయించిన 276 ఎకరాల భూమి మొత్తం అదానీ కోసం మాస్టర్ ప్లాన్–2041లో మిక్స్‌డ్ యూజ్డ్‌జోన్–2గా మార్చేశారు. అంటే ఈభూమిలో స్టార్ హోటల్స్, రెస్టారెంట్లు, మెట్రో షాపింగ్‌మాల్స్, ఐమాక్స్ థియేటర్లు, కమర్షియల్ బిల్డింగ్‌లు, సంపన్నుల నివాసాలకు ఎతైన నివాస భవనాలు తదితరమైనవన్నీ నిర్మించుకునే అవకాశం కల్పించారు. దీనివెనుక రాష్ట్ర ప్రభుత్వం కుట్ర, అవినీతికర చర్యల ఉన్నాయని స్పష్టమవుతున్నాయి.

# విశాఖ జర్నలిస్టుల అరుదైన గౌరవం

### మాజీ ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా

### అవార్డు అందుకున్న విశాఖ నగర జర్నలిస్టులు



అమరావతి (విజయభాను న్యూస్) : తెలుగు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో మంగళవారం ఉదయం జరిగిన ఉగాది అవార్డుల ప్రధానోత్సవంలో విశాఖ నగరానికి చెందిన జర్నలిస్టులకు మాజీ ఉప రాష్ట్రపతి ముక్కవరపు వెంకయ్య నాయుడు అవార్డులను అందజేశారు అవార్డులు అందుకున్న వారిలో గోపి కిషోర్. ధవలేశ్వరపు రవికుమార్ (సాక్షి ),అనిల్ కేత (జనగళం),శారదాలు ఉన్నారు.అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ వెంకయ్య నాయుడు చేతులమీదుగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.జెడి లక్ష్మీనారాయణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఉపాధ్యక్షులు శివప్రసాద్ లు పాల్గొన్నారు

## చిన్నపోలమాంబ కు ప్రత్యేక పూజలు చేసిన నగర మేయర్



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : అమ్మ ఆశీస్సులు ఉంటే అపజయాలే ఉండవని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. మంగళవారం ఆమె మూడవ జోన్ శివాజీపాలెం లో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ చిన్నపోలమ్మ వార్షికోత్సవ మహోత్సవం లో మేయర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులు ఉంటే ఎటువంటి కార్యమైనా సిద్ధిస్తుందని, విశాఖ నగరంపై శ్రీ శ్రీ పోలమ్మ చల్లని చూపులు ఉండి, నగర అభివృద్ధి తో పాటు నగర ప్రజలను కాపాడాలని కోరుకున్నట్లు మేయర్ దంపతులు పేర్కొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అమ్మవారికి సమర్పించి వారి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యన్. లక్ష్మి,మొల్లి అప్పారావు,గుడ్ల విజయసాయి,వైస్సార్సీపీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనన్నున్నారు.

# మంచినీటి కాలువ లో వ్యర్ధాలు చేరకుండాలి

## అధికారులు చర్యలు చేపట్టాలి మల్లాడి సత్తిబాబు



యానం కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజకవర్గం భీమ్ నగర్ కళ్యాణ మండపం వద్ద మంచినీటి కాలువను అనుకొని నేషనల్ అథారిటీ కట్టిన కల్వర్టు అలాగే పక్కన ఉన్న నివాసతుల నుండి, నిరుపయోగంగా వాడి మురికి నీరు, వ్యర్థాలతో కూడిన కలుషిత నీరు మంచినీటి కాలువలు చేరుతుందని తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మంచినీటి కాలువ ద్వారా అనేక వందలాది మంది నీళ్లు తాగుతున్నారని నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని మల్లాడి సత్తిబాబు సంబంధిత అధికారులను కోరారు. ఇదే విషయాన్ని స్థానిక విలేకరులు ప్రాంతీయ పరిపాలన అధికారి దృష్టికి తీసుకువెళ్లగా సమస్యపై స్పందించిన రీజనల్ అడ్మినిస్ట్రేటర్ నేరుగా సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# 9లక్షల చోరీ సొత్తు స్వాధీనం

## పలువురు అరెస్ట్





కాకినాడ, (విజయభాను న్యూస్) : వివిధ కేసుల్లో నిందితు లుగా ఉన్న ఆరుగురు దోపిడీ దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. చోరీ జరిగిన గంటల వ్యవధిలోనే కేసులను చేధించినట్లు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామంలో, పిఠాపురం సర్కిల్ గొల్లప్రోలులో జరిగిన నేరాలలో ఆరుగురు దొంగలను అరెస్ట్ చేసి రూ.5,78,875/–లు విలువ గల 207గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2,81,820/–లు విలువ గల వెండి వస్తువులు, 30వేలు విలువ గల సెల్ ఫోన్ మొత్తం 8,90,695 విలువ గల ఆస్తి రికవరీ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. కాకినాడ రూరల్ ఇంద్రపాలెం కేసులో ముగ్గురు ముద్దాయిలు మల్లాడి ప్రసాద్(24), డొక్కా మహేష్(25), పెసంగి ప్రసాద్(24) అలాగే గొల్లప్రోలు కేసులో మానిపాటి విజయ్ కుమార్(23), నడిపూడి మధుఏమాళవిక(20)(ట్రాన్స్జెండర్), కర్రి మూర్తిఏపద్మలు (19)(ట్రాన్స్జెండర్) ఉన్నారన్నారు. ఈసందర్భంగా కేసులను గంటల వ్యవధిలోనే చేధించిన కాకినాడ ఎస్డీపివో పి మురళీ కృష్ణా రెడ్డి, పిఠాపురం సిఐ వైఆర్కే శ్రీనివాస్, ఎస్సై, సిబ్బంది, ఇంద్రపాలెం సీసీఎస్ సిఐ పివిఆర్ మూర్తి, సిబ్బందిలను ప్రశంసించి ప్రశంశాపత్రం, నగదు పురస్కారాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి శ్రీనివాస్, సీసీఎస్, ఎస్బి డీఎస్పీలు సిబ్బంది పాల్గొన్నారు.

## మంచినీటి చెరువును పరిశీలించిన ప్రాంతీయ పరిపాలన అధికారిలి మునిస్వామి



యానం: విజయ భాను యానం కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజవర్గం సంబంధించి బైపాస్ 55 ఎకరాల చెరువును పంపింగ్ సిస్టం పరిశీలించిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి అనంతరం మోటార్ల సాయంతో రెండు చెరువులలో నీరు ఏ విధంగా మళ్లిస్తున్నారు సంబంధిత పిడబ్ల్యుడి అధికారులు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం నల్లచెరువును క్షుణ్ణంగా పరిశీలించి వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పిడబ్ల్యుడి ఏఈ నాగరాజు, జేయులను ఆదేశించారు. నల్ల చెరువు సంబంధించి చుట్టూ ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని పిడబ్ల్యు అధికారులను సూచించారు.

మొదటి పేజీ తరువాయి

# నేడు విశాఖలో సీఎం వైఎస్ జగన్ పర్యటన..

కోట్లతో ఏర్పాటు కానున్న టెక్‌పార్క్ ద్వారా 20,450 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రెండు ప్రాజెక్టులతో విశాఖకు రూ.22 వేల కోట్ల పెట్టుబడులు సహా 45 వేల మందికి పైగా ఉద్యోగాలు దక్కనున్నాయి.

# ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతాం

వివాదాలు అన్నింటిని పరిష్కరించి శంకుస్థాపన చేసిన మరుసటి రోజు నుంచే పనులు ప్రారంభించే విధంగా జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారంటే ఆయన వాస్తవికతకు ఎంత దగ్గరగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవాలని అమర్నాథ్ అన్నారు. 14 ఏళ్లలో ఉత్తరాంధ్రకు ఏ మేలు చేయని చంద్రబాబు నాయుడు, జరుగుతున్న అభివృద్ధిని చూసి కడుపు మండి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ కన్నా ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలు వెనకబడి ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేయాలని శ్రీకృష్ణ కమిషన్ చెప్పింది. ఆ సమయంలో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు ఉత్తరాంధ్రను ఎందుకు పట్టించుకోలేదని అమర్నాథ్ ప్రశ్నించారు.

**చేసేదే చెప్తాం.. చెప్పేదే చేస్తాం..**

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రామాయపట్నం పోర్టు, భోగాపురం ఎయిర్పోర్ట్, మూలపేట పోర్టు, అదానీ డేటా సెంటర్ వంటి అనేక బృహత్తర ప్రాజెక్టులను ప్రారంభిస్తామని చెప్పారు. ఆ ప్రకటనలకు జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు వాస్తవ రూపం కల్పిస్తున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులను, మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ, 4,265 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మూలపేట పోర్టుకు కొద్ది రోజుల కిందట స్థాపన చేశారు. దీనివలన పారాదీప్ నుంచి విశాఖపట్నం వరకు ఉన్న తీరం అంతా అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ పోర్టు వలన వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలియజేశారు. రెండున్నర సంవత్సరాలలో మూలపేట పోర్ట్ ను పూర్తి చేయగలిగితే శ్రీకాకుళం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు.3,500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ 2025 సెప్టెంబర్ నాటికి పూర్తి అవుతుందని, వీటి వలన వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అమర్నాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా విశాఖపట్నం నుంచి భోగాపురం వరకు 6500 కోట్ల రూపాయలతో ఆరు లైన్ల రహదారిని నిర్మించడానికి నితిన్ గట్కరి అంగీకరించారని, దీనికి సంబంధించి 1200 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని అమర్నాథ్ చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే విశాఖపట్నం, విజయనగరం ట్విన్ సిటీలుగా మారనున్నాయని ఆయన చెప్పారు. కాగా విశాఖ ఐటీ సెజ్ లోని వైజాగ్ టెక్ పార్క్, ఐటీ పార్క్, రిక్రియేషన్ సెంటర్, స్కిల్ యూనివర్సిటీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేయనున్నారని ఇవన్నీ అందుబాటులోకి వస్తే విశాఖ నగరం దేశంలోనే ఆర్థికంగా అగ్రస్థానంలో నిలుస్తుందని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఉన్న మన రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ అండ్ ఐటీ క్లస్టర్లలో 64 సంస్థలు ఎంఓయూలు జరిగాయని అని చెప్పారు. త్వరలోనే రానున్న వివిధ పరిశ్రమల ద్వారా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అమర్నాథ్ వివరించారు

**సినిమాలో సూపర్ స్టార్ అయినా**

**రాజకీయాల్లోకి వస్తే విమర్శలు ఎదుర్కోవాలి**

సూపర్ స్టార్ రజనీకాంత్, చంద్రబాబు నాయుడు కలయిక నేపథ్యంలో వస్తున్న విమర్శలు, ప్రతి విమర్శలపై అమర్నాథ్ స్పందిస్తూ సినిమాల్లో సూపర్ స్టార్ అయినా, రాజకీయాలకు వస్తే విమర్శలు భరించాలని, అది సాధ్యం కాకనే రజనీకాంత్ రాజకీయాల్లోంచి వెనక్కి వెళ్లారని ఆయన అన్నారు. 1995 వైస్రాయ్ ఘటనలో రజనీకాంత్ పాత్ర ఉంది కాబట్టే అతనిపై చర్చ జరుగుతోందని ఈ విషయంలో వైసిపి నాయకులు మాట్లాడినవన్నీ వాస్తవాలే అని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

# యూ పి హెచ్ సి సిబ్బంది సమయపాలన పాటించాలి

- హై రిస్క్ గర్భిణీలను గుర్తించి పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి
- వైద్య ఆరోగ్య సిబ్బంది డ్రెస్ కోడ్ పాటించాలి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. జగదీశ్వరరావు



మధురవాడ (విజయభాను న్యూస్) : ఆశా డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు మధురవాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో 10 యూ.పీ.హెచ్.సీ వైద్యాధికారులు, ఏ.ఎన్.ఎం.ఎస్, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్స్ మరియు సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. సిబ్బంది అందరు ఉదయం 09:00 గంటల నుండి సాయంత్రం 05:00 వరకు సమయపాలన పాటించాలని, ఇదేవిధంగా అన్ని యూపీహెచ్సీ ల వైద్యులు మరియు సిబ్బంది తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఎన్ సీ డి సర్వే, గర్భిణీ (ఏ ఎన్ సీ) లను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, మరియు హై రిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు మరియు పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. మరియు కుటుంబ డాక్టర్ విధానం గురించి అందరికి తెలియచేసి వైద్యులకు మరియు ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేసారు. సమయపాలన పాటించాలని, ఎఫ్ ఆర్ ఎస్ హాజరు వేయాలని ఆదేశించారు. సాదారణ ప్రసవములు అయ్యేలా ప్రోత్సహించాలని మరియు శస్త్ర చికిత్స ప్రసవములను తగ్గించాలని ప్రజలకు ఈ విధంగా అవగాహన కల్పించాలని తెలియచేశారు.తదుపరి వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది అందరు డ్రెస్ కోడ్ పాటించాలని పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో డా.బి.ఉమావతి, డబ్ల్యూహెచ్వో, మధురవాడ వైద్యాధికారి, యూపీహెచ్సీ వైద్యులు, మరియు ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎం.పీ.హెచ్. ఈ.ఓ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఎసి గుర్తింపు కోసం సన్నద్ధం కావాలి

శ్రీకాకుళం : ఎన్ఎఎసి గుర్తింపు కోసం సన్నద్ధం కావాలి, ఆర్.జి.యు.కేటి ట్రిబుల్ ఐటి ఆంధ్రప్రదేశ్ ఎన్ఎఎసి గుర్తింపు కోసం సన్నద్ధమయ్యే ప్రక్రియలో భాగంగా విశ్వ విద్యాలయ స్థాయి ఎన్ఎఎసి కమిటీ ఆర్ .జి.యు.కేటి శ్రీకాకుళం సందర్శించారు.ఈ కమిటీ లో ప్రొఫెసర్ హరీ నారాయణ గారు, పూర్వపు ప్రొ వైస్ ఛాన్సలార్ గీతము యూనివర్సిటీ, ఆచార్య కె. వియ్యన్న రావు, పూర్వపు ప్రొ వైస్ ఛాన్సలార్ ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, ప్రొఫెసర్ మోహన్ రావు రిటైర్ ప్రొఫెసర్ ఐఎస్సి బెంగళూరు, సభ్యులు గా ఉన్నారు. ఈ కమిటీ ప్రొఫెసర్ ఓఎస్డి సుధాకర్ బాబు గారు అద్యక్షతన ఎన్ఎఎసి కమిటీ ఆర్.జి.యు.కేటి శ్రీకాకుళం ఎన్ఎఎసి కమిటీ ని కలిసి ఎన్ఎఎసి గుర్తింపు కి కావాల్సిన సూచనలు సలహాలు ఇచ్చి దిశ నిర్దేశం చేశారు.ఈ ప్రక్రియ లో బాగంగా వివిధ విభాగంపతులు సమక్షంలో పరిశోధనలయాలు, గ్రంథాలయాలు ఇతర సదుపాయాలు సందర్శించారు.

## ఆటలు పిల్లల మానసిక ఉల్లాసానికి శారీరక సామర్థ్యంనకు ఎంతో ఉపయోగకరం




ములగాడ (విజయభాను న్యూస్): హిందూస్తాన్ షిప్ యార్డ్ కాలనీలో ఉద్యోగుల పిల్లలకు వేసవి సెలవులు లో భాగంగా హిందూస్తాన్ షి ప్ యార్డ్ వెల్ఫేర్ అండ్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో కాలనీలో గల స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో షట్టిల్ బాడ్మింటన్,టేబుల్ టెన్నిస్, కేరమ్స్, చెస్ మొదలగు ఆటలలో ప్రత్యేక శిక్షణ శిభిరం ఏర్పాటు చేసారు మంగళవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా విచ్చేసిన షిప్ యార్డ్ ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్ వి రాంబాబు మాట్లాడుతూ...

ఆటలు పిల్లల మానసిక ఉల్లా సానికి శారీరక సామర్థ్యంనకు ఎంతో ఉప యోగ కరంగా ఉంటుందని ఈ వేసవి సెలవు లలో ఆటలపై ఆసక్తి చూపి మెలుకువలు నేర్చుకోవాలని వనరులను సద్వినియోగం చేయాలని తెలియజేసారు. కార్యక్రమం లో వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ బేగ్,సునీల్ జయంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## భీమిలి పాలిటెక్నిక్ కళాశాలలో ఎచీవర్స్ డే



భీమునిపట్నం, విజయబాను న్యూస్ : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ స్టూడెంట్స్ జాబ్ ఎచీవర్స్ డే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భీమిలి శాసనసభ సభ్యులు ముత్తెంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

విద్యార్థినులు డిప్లొమా లో కూడా చదివి ఉన్నత ఉద్యోగాలు పొందడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఎస్ బిఎల్ కంపెనీలో ఎంపికయిన నవ్యశ్రీ,తనుశ్రీ, ఫర్జియా భేగం, విప్రో కి సెలక్ట్ అయిన లక్ష్మీ ప్రసన్న,స్మార్ట్ డివి టెక్నాలజీస్ ఎంపికయిన విద్యార్థినులకు నియామక పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలోఎంపిడిఓ పి.వెంకట రమణ,కార్పోరేటర్ దౌలపిల్లి కొండలరావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తమిళ సూపర్ స్టార్ పై నిందలా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : సామాన్య కుటుంబంలో పుట్టి, సాధారణ ఉద్యోగం నుండి సినీ సూపర్ స్టార్ స్థాయికి ఎదిగినా.. ఒదిగి ఉండే తలైవర్ రజనీకాంత్ గురించి వైకాపా మంత్రులు, నాయ కులు మాట్లాడుతున్న సంద ర్భం సభ్య సమాజం తలదించుకొనేలా ఉందని టి డీ పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు.మంగళవారం టి డి పి కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడుతూ రజనకాంత్ ఒక సినీ ఇండస్ట్రీ శక్తి అని, సేవా తత్పరుడని, ఎంతోమందిని సామాజిక, సంఘ సేవ ద్వారా తనదైనశైలిలో ఆదుకున్నారని అన్నారు. సినీ ఇండస్ట్రీలో రజనీని అనుసరించి ఎంతోమంది కొత్తతరం నటీనటులు పరిచయం అయ్యారని చెప్పారు. అలాంటి వ్యక్తిని వైకాపా నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడేముందు కాస్త ఆలోచించాల్సిన అవసరం లేదా అని అన్నారు. ఎన్నో తమిళ సినిమాలో నటించిన రోజా కూడా రజనీకాంత్ పై ఈవిధంగా మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్ టీ ఆర్ తో ఆయనకు ఉన్న పరిచయాలను, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడు చేసిన మంచి పనులను ఒకసారి గుర్తుచేశారని అన్నారు. రజనీకాంత్ మాటల్లో అబద్ధం ఉంటే స్పందించాలని మీ నాయకుడి మెప్పుకోసం నోరు ఉందికదా అని మాట్లాడితే సహించేది లేదని అన్నారు. దేశంలోనే అతి ఎక్కువ ప్యాన్ పాలోయింగ్ ఉన్న స్టార్ హీరో రజనికాంత్ అని అంతటి హీరోపై నిందలు వేస్తే టి డి పి కుటుంబ సభ్యులు గాని, నందమూరి అభిమానులు గాని, రజనీ అభిమానులు గాని సహించేది లేదని గంటా నూకరాజు హెచ్చరించారు.

## డ్రైనేజీ తదితర సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లూరి మదన్‌రావు వినతి





అరకులోయ (విజయభాను న్యూస్) నియోజకవర్గం లోని డుంబ్రిగుడ మండల కాంగ్రెస్ పార్టీ అరకువేలి నియోజకవర్గం ఇంచార్జి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు డుంబ్రిగూడ. మండలం పోతంగి పంచాయతీ. లో పాచి పెంట చిన్నస్వామి పర్యటనలో భాగంగా డుంబ్రిగూడ గ్రామంలో డ్రైనేజ్ సౌకర్యం లేక వర్షపు నీరు నిలువ ఉండటం వలన దుర్వాసన వెదజల్లుతుందనీ దోమలు బెడద ఎక్కువవుతుందనీ దీనివల్ల. అనేక వ్యాధులు సంభవించే అవకాశం ఉందనీ రైతు భరోసా కేంద్రం వెనుకల ఉన్న బోరింగ్ సుమారు ఆరు నెలల క్రితం నుండి మరమ్మతుకు గురైన బోరింగ్ మండల కేంద్రానికి మారుమూల గ్రామాల నుండి గిరిజనులు వివిధ పనుల మీద వస్తూ ఉంటారనీ ఈ గ్రామప్రజలకు ఆయా గ్రామల నుండి వచ్చిన ప్రజలు మంచినీటి సౌకర్యం అందుబాటు లేకపోవడం వలన ఇబ్బంది పడుతునరన్నారు మండల కేంద్రంలోని సరైన సౌకర్యాలు లేకపోవడం విడ్డూరంగా. మండలంలోని 18 పంచాయతీల్లో వేసవికాలం వచ్చినందున మంచినీటి సమస్య కొరత ఉండటం బాధాకరం అన్నారు వెంటనే మంచినీరు డ్రైనేజి సమస్యలు తక్షణమే స్పందించి. మండల కేంద్రంలో బోరింగు డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నాము అన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లూరి మదన్ రావు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. కిండంగి సీతారాం కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేత



రాజాం (విజయభాను న్యూస్) : స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యాలయం వద్ద మంగళవారం రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు వంగర మండలానికి చెందిన తొమ్మిది మందికి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలుగా పోష్టింగ్ లు ఇస్తూ నియామక పత్రాలు అందించారు. ఇటీవల ఈ మండలంలో తొమ్మిది చోట్ల అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా, వర్కర్లు పోష్టులకు సంబంధించి భర్తీ ప్రక్రియ జరిగిందని వెల్లడించారు. ఇంటర్వ్యూల్లో ఎంపికైనవారికి పోష్టింగ్ ఆర్డర్లు ఇచ్చామని తెలిపారు.

వంగర ఎంపీపీ ఉత్తారవెల్లి సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ కరణం సుధ, కొప్పరవలస సర్పంచ్ శ్రీరామమూర్తి, రాజాం ఎంపీపీ లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్శింహులు, ఐసీడీఎస్ సీడీపీఓలు పూర్ణిమ, డాక్టర్ కనకదుర్గ, సిమ్మాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లిజిల్లా పరవాడ మండలంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపి ఈపిడీసిఎల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.పరవాడ మరియు వాడచీపురుపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో 33 కెవి విద్యుత్ లైన్లు మెయింట్ నెన్స్ కారణంగా మండలంలో పరవాడ, వెన్నెలపాలెం, భరణికం,రావాడ,ఈపి బోనంగి, తానం, గొర్లివానిపాలెం, దేశపాత్రునిపాలెం,పిఎస్ బోనంగి,కలపాక, వాడచీపురుపల్లి, నాయుడుపాలెం, ముత్యాలమ్మపాలెం, తిక్కవాని పాలెం, దోసూరు, నునపర్తి పంచాయతీల పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈపిడీసిఎల్ అధికారులు కోరుతున్నారు.

## జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు కృషి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి జిల్లా( నర్సీపట్నం), విజయభాను న్యూస్ : జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సూచించారు. తుమ్మ పాలలో అగ్రి మరియు హార్టికల్చర్ కు సంబంధించి కె కోటపాడు లో కృషిఫల, అడ్డూరులో సుఫల జాగృతి రైతు ఉత్పత్తిదారుల సంఘాలను జిల్లా కలెక్టర్ శక్తి మంగళవారం సందర్శించారు. రైతులతో ఉద్యాన శాఖ అమలపరుస్తున్న పథకాలు పరిశీలన చేశారు. నాణ్యమైన ధర కల్పించడంలో అధికారులు వారికి తోడ్పడాలన్నారు. అనేక విషయాలపై ఆరా తీసి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కలెక్షన్ కేంద్రాలు కోల్డ్ స్టోరేజీలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. కే కోటపాడు లో శాంతి ఆయిల్ ఫామ్ లిమిటెడ్ నర్సరీలను సందర్శించారు. రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి జి ప్రభాకర్ రావు సేవలను ఆయన ప్రశంసించారు.

కార్యక్రమంలో ఉద్యాన అధికా రులు లావణ్య, గణేషు, కిరణ్ మయి గ్రామ సచివాలయ సిబ్బంది సుదీర్, శ్రీనివాసు మహేషు, వ్యవసాయ అధికారి సోమశేఖర్, తుమ్మపాల ఎఫ్ పి ఓ ప్రతినిధులు లత, గణేషు కృషిఫల ఎఫ్ పిఓ లు విజయ, రెడ్డి నాయుడు సఫల జాగృతి నుంచి అరుణ, సుబ్రహ్మణ్యం, శాంతి ఆయిల్ ఫాం నుంచి శ్రీనివాస్,చోడవరం ప్రజా ప్రతినిధి దాసరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజాంలో గడపగడపకు మన ప్రభుత్వం



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం (విజయభాను న్యూస్) : పట్టణంలో కస్పా వీధి, బుక్కా వీధి, చిక్కాల వారి వీధి వార్డుల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కరపత్రాలు పంపిణీచేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, శాసపు వేణుగోపాల నాయుడు, వంజరాపు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషినర్ డీటీవీ కృష్ణారావు, మెప్మా టీఎంసీ రత్నం తదితరులు పాల్గొన్నారు.



**విశాఖ దక్షిణ నియోజకవర్గ 35 వ వార్డు పరిధిలో వెల్లంపేట ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ నీలమ్మ అమ్మవారి జాతర చేసుకొని మారునెల సందర్భంగా భక్తులకు సుమారు 5000 మందికి మహా అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గొప్పగా ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 35వ వైసిపి కార్పొరేటర్ వెల్లూరు భాస్కర రావు విచ్చేసి భక్తులందరూ కి మహా అన్నప్రసాదాన్ని స్వయంగా తానే వడ్డించడం జరిగింది.**

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా క్షయ నివారణ అధికారి పూర్ణేంద్రబాబు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ యూనిట్ను జిల్లా క్షయ నివారణ అధికారి పూర్ణేంద్రబాబు పరిశీలించారు అదేవిధంగా చేపలుప్పాడ కేంద్రాన్ని కూడా పరిశీలించారు సిబ్బంది పనితీరు తోపాటు వివిధ రికార్డులను పరిశీలించారు.

క్షయ వ్యాధి బారిన పడిన వారికి మందుల వాడకంలో ఆశ వర్కర్లు విధిగా దృష్టి సారించాలన్నారు కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాసరావు సామాజిక ఆరోగ్య కేంద్రం టిబి యూనిట్ సూపర్వైజర్లు ప్రేమ్ కుమార్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

## పేదలకు మెరుగైన వైద్యం

### – సన్ రైజ్ హాస్పిటల్స్ ఎండీ తలే రాజేష్




రాజాం (విజయభాను న్యూస్) : పేదలకు కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్యాన్ని స్థానికంగా అందించేందుకు సన్ రైజ్ హాస్పిటల్స్ ను ప్రారంభించామని ఎండీ డాక్టర్ తలే రాజేష్ అన్నారు. మంగళవారం ఆస్పత్రి మీడియా గ్యాలరీ వద్ద పత్రికా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 50 బెడ్లు, రెండు ఐసీయూ వార్డు, మూడు ల్యాబ్ లతో పాటు అత్యాధునిక టెక్నాలజీతో ఈ ఆస్పత్రిని నిర్మించామని తెలిపారు. రాష్ట్రంలోనే ప్రప్రథమైన డీఆర్ టెక్నాలజీ ఎక్సరే మిషన్ ఈ ఆస్పత్రిలో మాత్రమే ఉందని వెల్లడించారు. అధ్బుతమైన లామినర్ ఆపరేషన్ థియేటర్, 24 గంటలు అంబులెన్స్ సదుపాయాన్ని ఏర్పాటుచేసామని పేర్కొన్నారు. రాజాం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్యసేవలు వినియోగించుకోవాలని కోరారు. ఆరోగ్యశ్రీ ఆపరేషన్లు కూడా అందిస్తున్నామని అన్నారు.

– తొలిసారి కీళ్లమార్పిడి ఆపరేషన్..

ఇదిలా ఉండగా ఆస్పత్రి ప్రారంభోత్సవం అనంతరం రాజాంలోనే తొలిసారిగా కీళ్ల మార్పిడి ఆపరేషన్ నిర్వహించామని రాజేష్ వివరించారు. ఉద్దవోలుకు చెందిన టి. సింహాచలం ఎడమ మోకాళ్లు అరిగిపోగా, కొత్తగా కీళ్ల మార్పిడి ఆపరేషన్ చేసి కృత్రిమ అవయువాన్ని ఏర్పాటుచేశామని అన్నారు. ఈ ప్రాంతంలో ఇదే మొదటి ఆపరేషన్ అని, చాలా విజయవంతం అయ్యిందని వివరించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవీలత, డాక్టర్ రాజేష్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

### ఎందుకింత నిర్లక్ష్యం ?

న్యాయం కోసం మహిళా రెజ్లర్లు రోడ్డెక్కడం భారత దేశ క్రీడా చరిత్రలోనే అసాధారణం. ఒలింపిక్స్‌లో నాలుగు సార్లు, కామన్వెల్త్, ఆసియాడ్‌లలో అనేక సార్లు పతకాలు సాధించి అంతర్జాతీయంగా భారత దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహిళా రెజ్లర్లు ఇప్పుడు ఆత్మగౌరవం కోసం రాజధాని నడిబొడ్డున రెండుసార్లు ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరం. భారత కుస్తీ సమాఖ్య (డబ్ల్యు.ఎఫ్.ఐ)పైన, ఆ సమాఖ్య అధ్యక్షుడు, నేరచరితుడు అయిన బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శర్మ పైన ఒక మైనరుతో సహా ఏడుగురు మహిళా రెజ్లర్లు వారం రోజుల క్రితం ఫిర్యాదు చేస్తే, దానిపై ఇంతవరకు ఎఫ్ఐఆరే నమోదు చేయని ఢిల్లీ పోలీసుల నిర్వాకాన్ని ఏమనాలి? న్యాయం కోసం సుప్రీం కోర్టు తలుపుతట్టాల్సిన పరిస్థితికి బాధితులను నెట్టిన పాపం ప్రభుత్వానిదే.. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం వెంటనే స్పందించి ఈ ఆరోపణలు తీవ్రమైనవంటూ శుక్రవారం విచారణ చేపట్టాలని నిర్ణయించింది. మరో వైపు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద 30 మంది రెజ్లర్లు, 200 మందికిపైగా క్రీడాకారులు గత కొన్ని రోజులుగా చేస్తున్న ఆందోళనకు సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, పౌర సమాజం పెద్దయెత్తున మద్దతు పలకడం ఆహ్వానించదగ్గ పరిణామం. డబ్ల్యు ఎఫ్ఐని తన జేబు సంస్థగా మార్చుకుని, పదేళ్లుగా ఆ పదవిలో తిష్టవేసుక్కూర్చున్న బిజెపి ఎంపీ మహిళా అథ్లెట్లపై యథేచ్ఛగా లైంగిక వేధింపులు, క్రిమినల్ బెదిరింపులకు పాల్పడినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నాడు. భారత రెజ్లర్ల సమాఖ్య చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని, డబ్ల్యు ఎఫ్ఐని సమూలంగా ప్రక్షాళన చేయాలని, ఆర్థిక అక్రమాలపై దర్యాప్తు జరిపించాలని మహిళా రెజ్లర్లు చేస్తున్న డిమాండ్లు అత్యంత న్యాయసమ్మతమైనవి. వీటిని పరిష్కరించడానికి బదులు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దోషిని కాపాడేందుకు యత్నించడం గర్హనీయం. సాధారణంగా మహిళా అథ్లెట్లు లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదు చేయడానికి ముందుకురారు. అందులోనూ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినవారు అసలు ఇష్టపడరు. అటువంటిది వారు బహిరంగంగా రోడ్డెక్కారంటే బిజెపి ఎంపీ గారి వికృత సంస్కృతితో వారు ఎంత నరకయాతన అనుభవించారో అర్థమవుతుంది. బాధితులు జనవరిలో మొదటిసారి జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేసినప్పుడు డబ్ల్యుఎఫ్ఐ చీఫ్‌ను నెల రోజుల్లో తొలగిస్తామని, ఆయనపై వచ్చిన ఆరోపణలపై ఒక కమిటీని వేస్తామని, ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది. దీంతో ఆందోళనను విరమించారు. మేరీ కోమ్ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఇచ్చి చాలా రోజులైనా దానిని బయటకు వెల్లడించలేదు. ఆ కమిటీ విశ్వసనీయత కూడా ప్రశ్నార్థకంగానే ఉంది. మూడు మాసాల క్రితం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవికి తిరిగి ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎన్నికల నిర్వహణకు ఒక అడ్‌హాక్ ప్యానెల్‌ను నియమించింది. మే 9న ఎన్నికలు జరపాలని నిర్ణయించింది. ఈ ఎన్నికల్లో డబ్ల్యు.ఎఫ్.ఐ చీఫ్ పదవిని మళ్లీ దక్కించుకోడానికి బ్రిజ్‌భూషణ్ పావులు కదుపుతున్నాడు. ఒక వేళ అది సాధ్యం కాని పక్షంలో ప్రస్తుతం సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ఉన్న తన పుత్ర రత్నాన్ని అధ్యక్షుడ్ని చేయాలని చూస్తున్నాడు. దీంతో కడుపుమండిన రెజ్లర్లు ఏప్రిల్ 21 నుంచి మళ్లీ ఆందోళనకు దిగారు. 'మీ టూ ఉద్యమం' స్ఫూర్తితో వారు ధైర్యంగా గొంతెత్తుతున్నారు. 2012 నుండి 2022 వరకు భారత్‌లోను, విదేశీ గడ్డపైనా ఎప్పుడెప్పుడు ఎలా లైంగిక వేధింపులకు బ్రిజ్‌భూషణ్ పాల్పడినదీ ఆధారాలతో సహా తమ వద్ద ఉన్నాయని వారు చెబుతున్నారు. అయినా, దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందు ప్రిలిమినరీ దర్యాప్తు జరపడానికి కొంత వ్యవధి కావాలని ఢిల్లీ పోలీసులు చెప్పడం హాస్యాస్పదం. కేంద్ర హోం మంత్రిత్వశాఖ అధీనంలో పనిచేసే ఢిల్లీ పోలీసుల తీరు ఇలా వుంటే రాజధానిలో మహిళలకు భద్రత ఎలా ఉంటుంది? నేర సామ్రాజ్యాధిపతి దావూద్ ఇబ్రహీంకు సాయం చేశారన్న ఆరోపణపై గతంలో ఉగ్రవాద నిరోధక చట్టం కింద ఒకసారి అరెస్టయిన వ్యక్తిని తీసుకొచ్చి రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్ష స్థానంలో కూచోబెడితే పరిస్థితి ఇలానే ఉంటుంది. బేటీ బచావో, బేటీ పఢావో (ఆడపిల్లలను రక్షించండి, చదివించండి) అని ప్రధాని ఇచ్చే నినాదానికి పూర్తి భిన్నంగా బిజెపి ఎంపీ తీరు ఉన్నది. ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి వున్నా బ్రిజ్‌భూషణ్‌ను ఆ పదవి నుంచి తక్షణమే తొలగించాలి. రెజ్లర్లు కోరుతున్నట్లుగా ఆయనపై దర్యాప్తు జరిపి కఠినంగా శిక్షించాలి.

# చంద్రబాబుది పీ-420 ఫార్ములా

**- "పీ-4" అంటే "పంగనామాలు, పచ్చి అబద్ధాలు, పచ్చపత్రికలు, వెన్నుపోట్లు**

**- చంద్రబాబు 3సార్లు సీఎంగా పనిచేసి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలి**

**- బీసీల బాంధవుడు.. దళితుల ఆత్మ బంధువు జగన్ - ఉత్తరాంధ్రకు బాబు చేసిన మేలు ఏమిటి?**

**- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మాజీ సీఎం చంద్రబాబు పేదరిక నిర్మూలనకు పీ-4 ఫార్ములా తీసుకొస్తారంట, చంద్రబాబు ఫార్ములా వింటుంటే నవ్వు వస్తుంది, ఆయనది పీ-4 ఫార్ములా కాదు పీ-420 ఫార్ములా అని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి దుయ్యబట్టారు.

మంగళవారం విశాఖపట్నంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ

చంద్రబాబు చెప్పే "పీ-4" అంటే "పంగనామాలు, పచ్చి అబద్ధాలు, పచ్చపత్రికలు, పోట్లుఅంటే వెన్నుపోట్లు." ఈ నాలుగు "పీ'లతోనే కదా మీరు మూడుసార్లు సీఎం అయ్యారు. మీరు ప్రజల్ని మభ్యపెట్టిన విషయం వారికి బాగా తెలుసు. మళ్లీ మిమ్మల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.

- పీ- 4కు తోడుగా, కొత్తగా విజన్- 2047 అంటున్నాడు. గతంలో కూడా విజన్- 2020 అని ప్రజల్ని నిట్టనిలువునా మోసం చేస్తే, 2019 ఎన్నికల్లో ఇంట్లో కూర్చొపెట్టారు.. 2047 నాటికి టీడీపీ కనుమరుగైపోవడం ఖాయం..

- ప్రజలు మీకు ఒక "పీ" మాత్రమే మిగిల్చారు అది ప్రతిపక్ష హోదా.. లేదంటే పంగనామాలు.

- ఇందులో భాగంగానే మళ్లీ సీఎం అయితే పేదల్ని కోటీశ్వరుల్ని చేస్తానని చంద్రబాబు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు.. మూడు సార్లు సీఎంగా పనిచేసి ఎందుకు పేదల్ని కోటీశ్వరుల్ని చేయలేదు? ప్రజల్ని కోటీశ్వరుల్ని చేయకుండా మిమ్మల్ని ఎవరు అడ్డుకున్నారు? మూడుసార్లు సీఎంగా పనిచేసి పేదలకు ఏం చేశారు?

- మూడుసార్లు సీఎంగా పనిచేసి చంద్రబాబు దేశంలోనే అత్యంత ధనిక వ్యక్తిగా ఉన్నారు.. రెండు ఎకరాల నుంచి రూ. 2వేల కోట్లకు ఎదిగారు.. రూ. 500 కోట్లతో హైదరాబాద్ లో ఇల్లు కట్టుకున్నారు..

- మూడుసార్లు సీఎంగా పనిచేసి పేదలకు కనీసం సెంటు భూమి అయినా పట్టా ఇచ్చారా.. ఇళ్లు కట్టించారా.? వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచారా? ఏమి చేయలేదు. అప్పుడు చేయకుండా.. ఇప్పుడు చేస్తానంటే.. ఎవరు మాత్రం నమ్ముతారు? ప్రజలు ఏమైనా మీరు ఏమి చెప్పినా నమ్మే వారిలా కనిపిస్తున్నారా? లేక ప్రజలు మీ చేతల్లో ఉన్న రోబో రజనీకాంత్ అనుకుంటున్నారా? మీరు చేసిన మోసాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు.

బీసీల బాంధవుడు.. దళితుల ఆత్మ బంధువు జగన్.....

- బీసీల బాంధవుడు, దళితులకు ఆత్మ బంధువు వన్ అండ్ ఓన్లీ జగనన్న.. రాష్ట్రంలో రూ. 2లక్షల8వేల కోట్లను డీబీటీ పద్ధతిలో పారదర్శకంగా ఎటువంటి అవినీతికి తావులేకుండా, లంచాలకు తావులేకుండా నేరుగా ప్రజలకు ఇచ్చిన నాయకుడు జగన్ గారు.. ఆ డబ్బులో 80శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేదలకే ఇస్తున్నారు.

- బీసీ, ఎస్సీ ద్రోహి.. బీసీ, ఎస్సీలకు వెన్నుపోటు పొడిచింది చంద్రబాబే.. అందుకే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు గత ఎన్నికల్లో బాబును ఇంట్లో కూర్చొబెట్టారు..

ఉత్తరాంధ్రకు బాబు చేసిన మేలు ఏమిటి?....

ఉత్తరాంధ్ర టీడీపీ నాయకులు పిచ్చిపిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు.. ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత అసలు మీకు ఉందా? మీ నాయకుడు చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, మీ టీడీపీ ప్రభుత్వం మూడుసార్లు రాష్ట్రాన్ని పాలించినా.. ఉత్తరాంధ్రలో ఒక ఎయిర్ పోర్టు కట్టారా? ఒక పోర్టు కట్టారా? ఒక మెడికల్ కాలేజీ కట్టారా? ఏ అర్హతతో మా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు.. రేపు జగన్ ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేయబోతున్నారు.. ఉపాధి అవకాశాలు కల్పించే డేటా సెంటర్ ని ప్రారంభిస్తున్నారు.. ఇప్పటికే, మూలపేటలో పోర్టుకు శంకుస్థాపన చేశారు.. వీటన్నింటి వల్ల కొన్ని లక్షలమందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాబోతున్నాయి. మీ టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్రలో కనీసం ఇటుక కూడా వేయని పరిస్థితి.

- జగనన్న ప్రభుత్వంలో ఉత్తరాంధ్రలో నాలుగు మెడికల్ కాలేజీలువస్తున్నాయి.. ట్రైబల్ యూనివర్సిటీ వస్తోంది. ప్రతి గ్రామంలో ఆర్బీకేలు, సెక్రటేరియేట్ లు, విలేజ్ క్లీనిక్ లు, ఇలా విప్లవాత్మకమైన మార్పుల ద్వారా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు

- టీడీపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. ఉత్తరాంధ్రకు రాజధానిని ఇచ్చి, విశాఖను పరిపాలన రాజధాని చేయడానికి కంకణం కట్టుకుని ఆ దిశగా ముందుకెళ్తున్నారు. ఉత్తరాంధ్ర ప్రజల కోసం, అభివృద్ధి కోసం నిరంతరం తపనపడుతున్నారు జగన్ గారు..

# అర్హత లేని వీజేఎఫ్ కమిటీని వెంటనే రద్దు చేయాలి

## - ప్రభుత్వ అధికారుల పరిశీలనతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చెయాలి

***మంత్రి గుడివాడ అమర్నాథ్ కు వినతిపత్రం సమర్పించిన సీనియర్ పాత్రికేయులు డాక్టర్ ఎం.ఆర్.ఎన్ వర్మ***

విశాఖపట్నం (విజయభాను న్యూస్): జాతీయ, రాష్ట్ర, స్థానిక ఇలా అనేక జర్నలిస్టు సంఘాలు వాటి నేతలు, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ఇలా అనేకమంది వాసుదైక కుటుంబంలా కొనసాగుతున్న వీజేఏఫ్ లో ఏదో కారణాలతో 12 సంవత్సరాలుగా సర్వసభ్య సమావేశాలు నిర్వహించకుండా, ఏడాదికి ఆ ఏడాది ఆదాయ వ్యయాలు సభ్యులకు తెలియజేయకుండా నేటికీ కొనసాగుతున్న అర్హత లేని కమిటీ వెంటనే రద్దు చేయాలని. ప్రభుత్వ అధికారుల పరిశీలనతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వీ జే ఎఫ్ సభ్యత్వం నమోదు,ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా జరిపించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ కలిసి సీనియర్ పాత్రికేయులు డాక్టర్ ఎం.ఆర్.ఎన్ వర్మ సాయంత్రం ప్రభుత్వ అతిథి గృహంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. వి జె ఎఫ్ సభ్యుల ఫిర్యాదుతో ఇప్పటికే ముగ్గురు ఉన్నత ప్రభుత్వ అధికారులతో విచారణ పూర్తయి నివేదిక సైతం కలెక్టర్ కి సమర్పించడం జరిగిందని తెలియజేశారు. మంత్రి అమర్ స్పందిస్తూ స్పందిస్తూ తప్పకుండా ప్రభుత్వ అధికారుల



పరిశీలనలోనే సభ్యత్వము మరియు ఎన్నికలను నిర్వహిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు... మరిన్ని వివరాలు వినతి పత్రంలో తెలియజేయడమైనది..

## పంచాంగం


మాసం : వైశాఖం, త్రయోదశి రా. 10.41 హస్త రా. 8.03 వ.తె. 4.24ల

బుధవారం 03-05-2023

a **మేషం** : చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది.ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్త మలుపు తిరుగుతాయి. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ యత్నం ఫలిస్తుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. b **వృషభం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. C **మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి. d **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశా జనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది. e **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపా రాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్ని కల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. f **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అను కూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పు డు జాగ్రత్త అవసరం. g **తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. h **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్క దారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. i **ధనుస్సు** : దంప తుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది. j **మకరం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిర చరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపా రస్తులకు సంతృప్తి కానవస్తుంది. k **కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికంఅవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశా లను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. L **మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమా వేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు.

# సమున్నతస్థానంలో విశాఖ

- చిత్తశుద్ధితో జగనన్న కృషి
- అదాని సెంటర్ ద్వారా 45వేలకుపైగా ఉద్యోగాలు
- చంద్రబాబు మాటలే తప్ప చేసిందేమీ లేదు
- ఎలాంటి అనుమతులు లేకుండానే ఏదో చేస్తున్నామనే హడావుడి చేశారు
- అన్ని అనుమతులు వచ్చాకే జగనన్న శంకుస్థాపన
- నేడు అదాని సెంటర్ శంకుస్థాపన నేపథ్యంలో మంత్రి విడదల రజిని పర్యటన
- మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడిన విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని



విశాఖపట్నం (విజయభాను న్యూస్):విశాఖను మన దేశంలోనే సమున్నత స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్ చార్జి మంత్రి విడదల రజిని తెలిపారు. విశాఖపట్టణంలో అదానీ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్‌పోర్టుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేస్తున్న నేపథ్యంలో అదానీ డేటా సెంటర్‌లో ఏర్పాట్లను మంత్రి విడదల రజిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ అదాని డేటా సెంటర్ విశాఖపట్టణానికి గొప్ప వరంలా మారుతుందని తెలిపారు. దాదాపు 130 ఎకరాల్లో అదానీ డేటా సెంటర్, టెక్నాలజీ పార్కను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. రూ. 14,634 కోట్లు ఈ పార్కులో పెట్టుబడి పెడుతున్నట్లు చెప్పారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45వేల మందికి ఇక్కడ ఉపాధి దొరుకుంతుందని వెల్లడించారు. వచ్చే 5 నుంచి ఏడేళ్లలో ఈ పార్కు పూర్తి స్థాయిలో కార్యకలాపాలు కొనసాగిస్తుందని వివరించారు. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ ప్రాజెక్టు ఊతంలా నిలబడుతుందని తెలిపారు. భోగాపురం లో 4500 కోట్లకు పైగా నిధులతో అంతర్జాయతీయ విమానాశ్రాయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. మన రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే రెండు అతి పెద్ద ప్రాజెక్టులకు ఒకే రోజు ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేస్తుండటం గర్వకారణమని తెలిపారు.

చంద్రబాబునాయుడు మాటలు కోటలు దాటుతుంటాయి...

మరోవైపు చంద్రబాబునాయుడుగారి మాటలు కోటలు దాటుతుంటాయని, ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం ఆయన ఎప్పుడూ చేస్తూనే ఉంటాడని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. కేవలం ఎన్నికలకు ముందు శంకుస్థాపనలు చేసి, తామే సాధించాం అన్నట్లుగా ఆయన మాట్లాడుతుండటం విడ్డూరమని మండిపడ్డారు. అప్పట్లో చంద్రబాబునాయుడు భూ సేకరణ సరిగా చేపట్టేలేదని ఆరోపించారు.

కోర్టులో కేసులు ఉన్నా పరిష్కారానికి ప్రయత్నిం చలేదని దుయ్యబట్టారు. పర్యావరణ అనుమతులు కూడా తెప్పించాలనే స్పృహ లేకుండా గత ప్రభుత్వం పనిచేసిందని మండిపడ్డారు. ఏదో ఆర్భాటాలకు పోయి ఎన్నికల స్టంట్‌గా మాత్రమే అప్పట్లో శంకుస్థాపన చేశారని విమర్శించారు. తమ నాయకుడు జగనన్న కోర్టులో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. భూ సమస్యను కూడా పరిష్కరించారని చెప్పారు.

పర్యావరణ అనుమతులు కూడా వచ్చేలా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు.

అన్ని అనుమతులు వచ్చాకే శంకుస్థాపన చేస్తున్నామని వెల్లడించారు. పరిపాలనా రాజధానిగా విశాఖను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేశం మొత్తం మాట్లాడుకునేలా వైజాగ్‌ను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

# జగన్ పది తలల బొమ్మతో నిరసన తెలిపిన మాజీ మంత్రి కోండ్రు




రాజాం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి మరియు రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కోండ్రు మురళీమోహన్ పది తలల రావణాసురుడి మాదిరిగా జగన్ పది తలల దిస్టిబొమ్మను తయారు చేసి దహనసంస్కారం చేసేముందు ఉద్రిక్తతల నడుమ పోలీసులు అడ్డుకున్నారు. జగన్ అవినీతి, నేర చరిత్రలోని ఒక్కో అంశాన్ని చూపుతూ, జగన్ పది తలల బొమ్మతో నిరసన కార్యక్రమాన్ని చేశారు. అనంతరం కోండ్రు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగనాసుర పాలనను వైసీపీ కార్యకర్తలే నమ్మడం లేదన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న జగనాసుర దశకంతుని పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన భోగాపురం విమానాశ్రయం కు మళ్లీ సీఎం జగన్ శంకుస్థాపన ఆశ్చర్యాని కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు,కార్పొరేషన్లను ముక్కలు చేసి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా నిర్వీర్యం చేయడంతోపాటు సబ్ ప్లాన్ నిధులను సైతం దుర్వినియోగం చేస్తున్నారు, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ధ్వంసం చేస్తున్నారు,విద్యుత్తు ఛార్జీలు, ఇంటి పన్నులు పెంచి చెత్త ఛార్జీలు వేసి సామాన్యుల బతుకులను దుర్భరం చేశారన్నారు,పది తలల రావణాసురుడి మాదిరిగా జగన్ పది రకాల మాఫియాలతో రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్నారన్నారు,అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలను అనేక రకాలుగా మోసం చేస్తూ వారిపై పెనుభారం మోపుతున్నారు,రాష్ట్రంలో మట్టి, ఇసుక, మైనింగ్, లిక్కర్, రేషన్ బియ్యం మాఫియా అవినీతి, అక్రమాలు, ఇసుక మాఫియా, ఇలా ఎన్నో అరాచకాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని నాశనం చేస్తూ అవినీతి రాజ్యమేలుతుందని కోండ్రు మండిపడ్డారు,ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రం కోలుకోలేనంతగా దెబ్బతింటుందన్నారు,వైకాపా పాలనలో రాబందుల్లా ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని ఎద్దేవా చేశారు,విధ్వంసమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతుందన్నారు,రాష్ట్రం అన్ని రంగాల్లో అట్టడుగు స్థానానికి దిగజారిందని మండిపడ్డారు,తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను తొలగించడం సిగ్గుచేటన్నారు,రాష్ట్రంలోని జగన్ అవినీతిని ప్రశ్నిం చేందుకు తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు చేపడు తున్న కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి రాష్ట్రానికి స్వర్ణయుగం మొదలవుతుందన కోండ్రు ఆశాభావం వ్యక్తంచేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పి వీ జి రాజు జయంతి



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : పూసపాటి విజయరామ గజపతి రాజు సేవలు దేశానికే గర్వకారణమనీ ఆదర్శ్ హిందీ ప్రేమీమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. డా. పివిజి రాజు 99 వ జయంతి సందర్బంగా భీమిలి పాతబస్టాండ్ లో ఉన్న ఆయన విగ్రహానికి గంటా నూక రాజు, భీమిలి శాఖ అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు ఆధ్వర్యంలో పూలవ ాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ఏర్పాటు చేసిన అనంతరం పేదల సంక్షేమం కోసం శ్రీకాకుళం జిల్లా నుండి తూర్పు గోదావరి జిల్లా వరకు ఉన్న వారి ఆస్తులలో 13 వేల ఎకరాలు భూమిని దారాదత్తం చేసిన ఘనత వారి సొంతమని అన్నారు.డా. పివిజి రాజు ఆంధ్రా యూనివర్సిటీ ప్రొ వైస్ చాన్సలర్ గా చివరివరకు వ్యవహరించారని అంతటి గొప్ప కీర్తివంతులు పూసపాటి వంశీయులని చెప్పారు. వారి జీవితమంతా ప్రజా శ్రేయస్సుకే దారా దత్తం చేసిన త్యాగమూర్తులని అన్నారు. కృష్ణారావు మాస్టర్ మాట్లాడుతూ...

విజయ నగరంలో ఏర్పాటు చేసిన సైనిక్ పాఠశాలకు వెయ్యి ఎకరాలు భూమిని అందించి, విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని. పివిజి రాజు రాజవంశీయుల కుటుంబంలో పుట్టి పెరిగినా కార్మిక పక్షపాతి, ప్రముఖ సోషలిస్ట్ అని గుర్తుచేశారు. అనంతరం విద్యార్థులుకు సర్టిఫి కేట్ లు పంపిణీ చేసారు. ఈ కార్య క్రమంలో ఆదర్స్ హిందీ ప్రేమిమండలి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

భీమునిపట్నం : విజయబాను న్యూస్ : హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నూతన రాష్ట్ర కార్యవర్గ మొదటి సమావేశం భీమిలి లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా నూతన కార్యవర్గాన్ని సభ్యులకు పరిచయం చేశారు. కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడిగా పోలుమహంతి జగన్మోహన్ రావు, ఉపాధ్యక్షురాలిగా మాధవిగణపతి, రాష్ట్ర కార్యదర్శిగా మంత్రి శ్యామ్ ప్రసాద్, కోశాధి కారిగా కనుగుల దుర్గా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గా వైకుంఠ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రావాడ నాయుడు, కార్యనిర్వాహణ సభ్యులుగా వెంకట రమణ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, ప్రసాద్, ప్రశాంత్, చక్రవర్తి లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పోలుమహంతి జగన్మోహన్ రావు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సేవలు మరింత విస్తృతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఎక్కడైనా సరే మానవ హక్కులకు భంగం కలిగితే తమ సభ్యులను సంప్రదించ వచ్చని, బాధితులకు సరైన న్యాయం చేయడానికి తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఉపాధ్యక్షు రాలు మాధవి గణపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ను విస్తరిస్తామని, అక్కడి ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించే విధంగా తరగతులు నిర్వహిస్తామని అన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ను 1999 లో ప్రారంభించి, ఇప్పటిదాకా ఎన్నో కేసులలో బాధితులకు న్యాయం చేశామని, ఇక ముందు కొత్త కార్యవర్గం సహకారంతో మరింతగా మానవ హక్కుల పరిరక్షణకు పాటుపడతామని చెప్పారు. రాష్ట్ర కొత్త కార్యవర్గాన్ని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులతో పాటు, భీమిలి ప్రాంత హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు సన్నీ కాళ్ళ, కంచర్ల శ్రీరామచంద్ర మూర్తి పాల్గొన్నారు.

# సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్న కేఎన్ఆర్



గాజువాక (విజయభాను న్యూస్ : సింహాచలం అప్పన్న స్వామిని గాజువాక బీజేపీ కన్వీనర్, విశాఖ విమానాశ్రయం సలహాదారుల కమిటీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు కుటుంబ సభ్యులు భార్య జ్యోతి కుమార్తె సాహితి కుమారుడు చిరుహాసన్ లు మంగళవారం దర్శించుకున్నారు. గత పదిరోజులుగా వివిద పుణ్యక్షేత్రాలైన తిరుపతి వెంకటేశ్వరస్వామి, విజయవాడ కనకదుర్గాదేవి,కాణిపాకం స్వయంభూ వినాయకుని,శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వరుడు,కాశీలో గంగా పుష్కరాలు సందర్భంగ గంగానది స్నానం అనంతరం విశ్వనాధస్వామి వారిని, శ్రీకాలభైరవ స్వామిని ,మీర్జాపూర్ లో వింధ్యావాసిని శక్తిపీఠం అమ్మవారిని దర్శించుకున్నామని కె ఎన్ ఆర్ తెలిపారు.

# చదవడమంటే మాకిష్టం కార్యక్రమంపై అవగాహన



రాజాం (విజయభాను న్యూస్ ) : వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులమంతా చరవాణి ద్వారా విద్యార్థులకు చదవడమంటే మాకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొత్తవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మే 1 నుండి, జూన్ 10 వరకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో కొత్తవలసతోపాటు మారేడుబాక, గోపాలపురం విద్యార్థులకు, తల్లి దండ్రులకు, గ్రామవాసులకు ఈ కార్యక్రమం గూర్చి అవగాహన కల్గించారు. మండల విద్యాశాఖాధికారి పి.నాగయ్య నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలమేరకు ప్రతీ విద్యార్థీ ఒక పుస్తకంలో కథలు కథలకు సంబంధించినవీ, మరో పుస్తకంలో విజ్ఞానాన్ని పెంపొందించే అంశాలను నమోదు చేయాలని, ప్రతీరోజూ మండల విద్యా శాఖ పంపిన కృత్యాధార సామర్థ్యాలను కూడా నమోదు చేయాలని తిరుమలరావు తెలిపారు.ఇప్పటికే మూడవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకూ తమ పాఠశాలలో అభ్యసిస్తున్న తొంభై ఆరు మంది విద్యార్థులకూ ఒక్కొక్కరికీ ఆరేసి చొప్పున గ్రంథాలయ పుస్తకాలను అందజేశామని అన్నారు.

మరికొన్ని వాట్సాప్ ద్వారా నీతి కథలను, విజ్ఞాన అంశాలను పంపించియున్నామని తిరుమలరావు తెలిపారు. ప్రతి 20 మంది విద్యార్థుల ఫోన్ నెంబర్లతో ఒక లీడ్ టీచర్ ఆధ్వర్యంలో వాట్సాప్ గ్రూప్ లను నెలకొల్పామని, తద్వారా ఏరోజుకారోజు చరవాణి ద్వారా సంప్రదిస్తూ వీ లవ్ రీడింగ్ కార్యక్రమ నిర్వహణకు తగు కృషి జరుగు తుందని తిరుమలరావు తెలిపారు. వేసవి సెలవుల్లో ఆట పాటలతో పాటు ఈ చదవ డమంటే మాకిష్టం కార్యక్రమాన్ని విద్యార్థు లంతా సద్వినియోగపర్చుకునేలా తల్లిదండ్రులు మిక్కిలి శ్రద్ధ వహించాలని తిరుమలరావు అన్నారు.

# జివియంసి అనుమతి లేకుండా భవన నిర్మాణ కట్టడాలపై తగిన చర్యలు తీసుకుంటాము



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : : జీ వి ఎం సీ కమిషనర్ ఆదేశాల ప్రకారం మరియు జోన్ 1 భీమిలీ కమిషనర్ వారి సూచనలు మేరకు భీమునిపట్నం పరిధి జిపిఆర్ఎస్ హౌసింగ్ లే అవుట్ సర్వే నెం 41/%జూ% కుమ్మరిపాలెం వలంద భూములలో లే అవుట్ ఓపెన్ ఏరియాలో అనధికార ఆక్రమణలు ఏ సి పి డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తీపి ఓ కే ఝూన్సీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొని ఆక్రమణను తొలగించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జోన్ పరిధిలో లేవోట్లకు సంబంధించిన ఓపెన్ స్పేస్ లో ఎవరైనా ఆక్రమించిన సదర నిర్మాణాలు తొలగించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

అలాగే జీవీఎంసీ వారు అనుమతి లేకుండా ఎటువంటి భవన నిర్మాణం చేసినచో సదర కట్టడాల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# 4 న ముత్యాలమ్మతల్లి జాతరను చూద్దాం రారండోయ్

పరవాడ(విజయభాను న్యూస్) : ఈ నెల 4 వ తేదీన అనకాపల్లి జిల్లా మండల కేంద్రం పరవాడ శివాలయం రోడ్డులో కొలువై ఉన్న శ్రీ బ్రాహ్మణి ముత్యాలమ్మ తల్లి పండగను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని ఉత్సవ కమిటీ ప్రతి నిధులు తెలిపారు. పండగ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించామని,దర్శనార్ధమై వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసామని అన్నారు .పండగరోజు అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధనను ఏర్పాటు చేశామన్నారు.

# ఆర్ ఎం ఓ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ భారతి



గాజువాక (విజయభాను న్యూస్): అగనం పూడి ఏరియా హాస్పిటల్లో సివిల్ సర్జన్ డాక్టర్ జె.భారతి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్గా పదవి బాధ్య తలు మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ సూపర్డెంట్ గా చేసి పనిచేశానని తర్వాత అనకా పల్లి విజయనగరంలో పనిచేశానని అన్నారు. అగనంపూడి ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా రూపొందుతున్న సంద ర్భంగా నన్ను పూర్తిస్థాయిలో ఆర్ఎంఓ గా ఇక్కడ నియమించడం జరిగిందని తెలిపారు. మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. స్థానిక పెద్దలు ఆమెను అభినం దించారు.

# సొంత పార్టీ నాయకులే నిరసనలు తెలపడం బాధాకరం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : వైఎస్ జగన్ మోహన్రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో స్వపార్టీ నాయకులు నిరసనలు తెలపడం బాధాకరంగా ఉందని మండల వైసిపి సీనియర్ నాయకులు కోన లచ్చన్నాయుడు ఆవేదన చెందారు . మంగళవారం విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు నేరుగా పరిష్కరించాలనే సదుద్దేశంతో గడప గడపకి మన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో సొంత పార్టీ నాయకులే నిరసనలు తెలపడం బాధాకరంగా ఉందన్నారు . గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేకు ప్రజల్లో వస్తున్న ఆధరన చూసి ఓర్వలేని కొంత మంది దుష్ప్రచారాలు చేస్తున్నప్పటికీ, ఎమ్ఎల్ఎ కన్నబాబు రాజు తనదైన శైలిలో ముందుకు తీసుకువెళ్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారని మండల అధ్యక్షులు దేశంశెట్టి శంకర రావు అన్నారు. ఎమ్ఎల్ఎ నియోజకవర్గ ప్రజలకోసం అహర్నిశలు శ్రమిస్తున్నప్పటికీ, పార్టీ నిర్వీర్యం చేయాలన్న కుట్రలో భాగంగానే కొంత మంది సొంత పార్టీ ముసుగులో నిరసనల ద్వారా దుష్ప్రచారాలు చేస్తున్నారని యలమంచిలి ఎపిపిపి బొద్దపు గోవింద్ అన్నారు. మత్యకారులకు పైపైలైన్ ప్యాకేజ్ దాదాపు అందరికీ అందినప్పటికీ, మరి కొందరు మత్స్యకారులకు అందని వారిని అడ్డుపెట్టుకొని కొంత మంది సొంత ప్రయోజనాలకు ఆశపడి పార్టీని నిర్వీర్యం చేయాలని కుట్ర పన్నుతున్నారని కో-జెడ్పిటిసి నర్మాల కుమార్ అన్నారు. టిడిపి హయాంలోనే అర్హుల కన్నా అనర్హులకే ఎక్కువ మందికి ప్యాకేజీ పక్కదారి పట్టిందని పూడిమడక మాజీ సర్పంచ్ చేపల వెంకట రమణ అన్నారు. ఇతర పార్టీలు చేయలేని అభ్యంతరాలు సొంత పార్టీ వ్యక్తులు చేయడం గమనార్హమని పలువురు అనుకుంటున్నారు. పారిశుధ్యం, సముద్ర తీరాన విద్యుత్ దీపాలు, ఆసుపత్రి, దేవాలయాల అభివృద్ధి వంటి ఎన్నో కార్యక్రమాలు స్థానిక పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తున్న , సొంత ప్రయోజనాల కోసం ఎన్ఎల్ఏ కార్యక్రమం ఆటంక పరచాలనే దురుద్దేశంతోనే గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో సొంత పార్టీ వ్యక్తులు నిరసనలు తెలిపారన్నారు . మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాలుగు మండలాల చెప్పి నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పిన్నమరాజు వాసు, పడిశల శ్రీనువాసరావు పాల్గొన్నారు.

# దక్షిణ నియోజకవర్గం లో మూడు చోట్ల ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజాదర్బార్



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. ప్రతి మంగళవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దొండపర్తి, ఫిషింగ్ హార్బర్, లక్ష్మీ టాకీసు జంక్షన్ వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రజా దర్బార్ కి వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. అంతేకాకుండా కష్టాల్లో ఉన్న పేదలకు తన సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. మరోవైపు గత వారంలో వచ్చిన ఫిర్యాదులు శత శాతం పరిష్కారం అయినది, లేనిది అధికారులతో మాట్లాడి తెలుసుకుంటున్నారు. దీంతో ప్రజల సమస్యలను అధికారులు కూడా వేగవంతంగా పరిష్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా దర్బార్ కు ప్రజల నుండి వస్తున్న ఆదరణ రోజు రోజుకి పెరుగుతుంది.

**దొండపర్తిలో ప్రజాదర్బార్ :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దొండపర్తి లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజా దర్బార్ కు వచ్చిన కారణాన్ని వారి సమస్యను ఎమ్మెల్యే ఓపికగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై వారి సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు . సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశాలు జారీచేశారు. అలాగే గత వారంలో ప్రజాదర్బార్ లో వచ్చిన ఫిర్యాదులు ఏమైనా పెండింగ్ ఉన్నది, లేనిది ఆరా తీశారు. కాగా పెన్షన్లు గృహాలు విద్యుత్ దీపాలు వంటి సమస్యలపై ఎమ్మెల్యేకు ప్రజల విన్నవించుకున్నారు. అలాగే తమ పిల్లల స్కూల్ ఫీజులు తగ్గించేలా చూడాలని పలువురు తల్లిదండ్రులు ఎమ్మెల్యే ను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సంబంధిత స్కూల్ యాజమాన్యాలతో మాట్లాడారు. అలాగే పలువురు నాయి బ్రాహ్మణులు వారి దుకాణాలు ఏర్పాటు చేసుకునే అంశంపై ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు విన్నవించుకోగా అధికారులతో మాట్లాడి వారు దుకాణాలు పెట్టుకునే అవకాశాన్ని కల్పించారు. అలాగే పలువురు పేదలకు తన సొంత నిధుల నుంచి వేలాది రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. తమ సమస్య లను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు ప్రజాదర్బార్ కు వచ్చిన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఆర్థిక సహాయం పొందిన వారు కూడా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి వెనుతిరిగారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు 27వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు సకలాభక్తుల ప్రసాద్ రావు, బోణి దేవా, జ్ఞానాపురం శ్రీనివాస్, బుల్లెట్ రవి, అరుగుల రాజు, అజయ్ రెడ్డి, బొర్రా శ్రీనివాస్ రెడ్డి, కుమార్, బ్రహ్మాజీ, సాగర్, వాసు, వైస్సార్సీపీ కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తది తరులు హాజరయ్యారు.

# తమ సంఘం ఏ పార్టీకి అనుకూలం కాదు

## – జాతీయ బీసీ సంక్షేమ సంఘం
## విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బీర్ కుమార్ స్వామి



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** బీసీలకు రాజ్యాధికారాన్ని ఇచ్చే పార్టీకి మాత్రమే తమ సంఘం మద్దతిస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా శాఖ అధ్యక్షులు డబ్బీర్ కుమార్ స్వామి తెలిపారు తమ సంఘం ఏ పార్టీకి చెందింది కాదని కేవలం బీసీల హక్కుల సాధన కోసం మాత్రమే పనిచేస్తుందని స్పష్టం చేశారు. నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో డబ్బీర్ కుమార్ స్వామి మాట్లాడుతూ తమ సంఘం ఏ పార్టీకి అనుకూలం కాదని తేల్చి చెప్పారు. కొంతమంది బీసీ నాయకులు ఎంతో బలమైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఓ పార్టీకి అనుకూలమంటూ తప్పుడు ప్రచారాన్ని సాగిస్తున్నారని మండి పడ్డారు. ఆ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. బీసీల హక్కుల సాధన సమస్యల పరిష్కారానికి తమ సంఘం రాజీలేని పోరాటం సాగిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వర్షాకాల సమావేశాల్లో మహిళా బీసీ బిల్లు, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ జాప్యం చేయకుండా బీసీ జన గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను వర్తింప జేయాలన్నారు. ఈ విషయమై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కుమార్ స్వామి తెలిపారు. మోడీ సర్కార్ బీసీలకు అన్యాయం చేస్తే ఆ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈనెల 5న రాజమండ్రిలో జరిగే సంఘం జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతాయని చెప్పారు. ఈ సమావేశాలకు ఉత్తరాంధ్ర నుండి బీసీ నాయకులు హాజరవుతున్నామని చెప్పారు. ఇందుకోసం ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో పర్యటించి పెద్ద సంఖ్యలో బీసీలు హాజరయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వారణాసి అన్నాజీ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఒమ్మి ఈశ్వరి యాదవ్ లు మాట్లాడుతూ తమ సంఘం బీసీల అభ్యున్నతి కోసమే పని చేస్తుందని స్పష్టం చేశారు. అయితే కొంతమంది నాయకులు తమ సంఘం ఓ పార్టీకి అనుకూలమైందని ప్రచారం చేయడాన్ని ఖండించారు. కొంతమంది బీసీ నేతల్లో అనైక్యత సృష్టించిన లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాజమండ్రిలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తమ సంఘం భవిష్యత్తులో అనుసరించే కార్యాచరణ ప్రణాళికను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపధ్యక్షురాలు నక్క పద్మ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉద్దండ్రావు వెంకటగిరి, యువజన విభాగం మహిళ ప్రధాన కార్యదర్శి ఆశపు శిరీష, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి లు అనురాధ, లక్ష్మీ, ఆనంద్,రాజు తదితరులు పాల్గొన్నారు

# గడపగడపలోను ఆనందం

## పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ..





అల్లూరిజిల్లా. విజయభాను.న్యూస్.. పాడేరు..ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిఅమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గడప గడపలోనూ ఆనందం వ్యక్తమవుతుందని పాడేరు శాసనసభలు కోటగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం దోహదపడుతుందని చెప్పారు. పాడేరు గ్రామ సచివాలయం -1 పరిధిలో రేకుల కాలనీ, సిల్వర్ నగర్, ముల్లుమెట్ట గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై 123 గడపలను సందర్శించి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తనకు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ఆర్థికపరమైనటువంటి సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ గ్రామాలలో శాసనసభ్యులు భాగ్యలక్ష్మి గారికి సాదర స్వాగతం లభించింది. అనంతరం ఇంటింటికీ వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో చేకూరిన లబ్ధిని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేని అభివృద్ధి జగన్ సర్కార్ చేసిందన్నారు. అందుకే ధైర్యంగా ప్రజల వద్దకు రాగలుగుతున్నామని చెప్పారు. జవాబుదారీతనంతో కూడిన పాలన రాష్ట్రంలో అందుతుందని తెలిపారు. ప్రామాణికంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయే పథకాలను అందించి ప్రజలకు చేరువయ్యారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు లేనిపోని అపోహలు ప్రజల్లో కల్పిస్తూ ప్రభుత్వంపై ఆరోపణ చేస్తున్నారన్నారు. వాటిని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని జనం ఇప్పటికే నిర్ణయానికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ సరస్వతి, ఎంపీటీసీ విజయలక్ష్మి, శ్రీరామ్మూర్తి , ఎంపీటీసీ కృష్ణమూర్తి, నరసింహ మూర్తి, సర్పం చ్ చిట్టిబాబు, సర్పంచ్ నిలకంఠం, సీనియర్ నాయకులు బాబురావు, కన్నాపాత్రుడు, బొంజుబాబు,ఊర్వశి రాణి, కొండమ్మ, సుశీల, లక్ష్మి, నాగేంద్ర, సతీష్, లక్ష్మి గ్రామ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ కందుల ఆధ్వర్యంలో
# 12 కొత్త జంటలకు తాళిబొట్లు, కొత్త బట్టలు పంపిణీ



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** పన్నెండు కొత్తజంటలకు దక్షిణ నియోజకవర్గం జన సేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు బంగారు తాళి బొట్లను, కొత్త బట్టలను అందజేశారు. అల్లిపురం నెరేళ్ల కోనేరు వద్ద తన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజా సేవే పరమావధిగా భావించి తాను నిరంతరాయంగా పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. దక్షిణ నియోజకవర్గం లో ప్రతి వార్డులోను సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తన పరిధిలో సహాయం చేసేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాలతో ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యల పరిష్కార సాధన కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఎసి మెంబర్ కోన తాతారావు,

పొలిటికల్ సెక్రటరీ బి.హరి ప్రసాద్, చల్ల గోవిందు 33 వ వార్డు కార్పొరేటర్ వసంత లక్ష్మి, పార్టీ నాయకులు పి.వి.ఎస్ ఎన్ రాజు, నార్త్ పార్టీ ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్, స్టేట్ సెక్రటరీ అంగ ప్రశాంతి, పాడేరు ఇంచార్జ్ గంగులయ్య, తెలుగు అర్జున్, తెలుగు లక్ష్మి,రఘు, త్రినాధ్, నరేష్ , ప్రసాద్ , ప్రణీత్, రవి , అంథోని, అనిల్ , యజ్ఞశ్రీ , శ్రీను, రాజు, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 29వ వార్డులో వై వి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : 29 వ వార్డులో కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు ఆధ్వర్యంలో టీటీడీ చైర్మన్ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి గారి జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు సీతం రాజు సుధాకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ వై వి సుబ్బారెడ్డి లాంటి మహోన్నత వ్యక్తి జన్మదిన వేడుకలకు హాజరు కావడం తన అదృష్టమని తెలియజేశారు ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావును అభినందిస్తు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తన ఆర్థిక సహాయంతో 29 వ వార్డులో కార్యకర్తలకు కిరాణా సామాగ్రి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ముగిసిన పాడేరు శ్రీ మోదకొండమ్మ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ టోర్నీ

## టోర్నీ విజేత దుమ్మపుట్టు జట్టు, రన్నర్ గా సీనియర్స్ సిటీజన్స్ లోచలిపుటు



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్..పాడేరు : పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి రాష్ట్ర గిరిజన జాతర సందర్భంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన 35వ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నీలో రాష్ట్ర నలుమూలల నుండి 76 క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. నిర్వాహకులు నెలరోజుల పాటు ఈ టోర్నమెంట్ ను నిర్వహించారు. టోర్నీలో ఫైనల్ పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు ,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వర్తన పిన్నయ్య దొర, గౌరవ అధ్యక్షుడు కె. సుబ్బారావు తదితరులు ఈ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు. ఫైనల్ పోటీల్లో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్ లోచలపుట్టు జట్టుపై దుమ్మపుట్టు జట్టు విజయం సాధించింది. తొలత బ్యాటింగ్ చేసిన దుమ్మపుట్టు నిర్ణిత 14 ఓవర్లలో 109 పరుగులు చేసి లోచలిపుట్టు జట్టుకు 110 పరుగుల విజయ లక్ష్యాన్ని అందించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన లోచలిపుట్టు జట్టు తొలి నుంచి పరుగులు రాబట్టడంలో పూర్తిగా విఫలమైంది చివరి ఓవర్లలో 15 పరుగులు చేయాల్సి ఉండగా కేవలం 9 పరుగులు చేసి 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది . టోర్నీలో గెలుపొందిన విజేతలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ట్రోపీలను అందిస్తుండగా గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిని కీర్తిశేషులు శతక కొండమ్మ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు రూ.లక్ష రూపాయల నగదు బహుమతిని అందిస్తున్నారు. ఈటోర్నీలో గెలుపొందిన రెండో జట్టుకు రూ.50వేల రూపాయల నగదును ఎస్ వి ఎం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ కుర్రబోయిన సింహాచలం అందజేస్తున్నారు .

# మంత్రి అమరనాథ్ ను కలిసిన

## పరవాడ డీఎస్పీ సత్యనారాయణ



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** రాష్ట్ర మంత్రి వర్యులు గుడివాడఅమరనాథ్ ను పరవాడ డి.ఎస్.పి కెవి సత్యనారాయణ సోమవారం మింది లో పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు . అనంతరంపలు అంశాలపై చర్చించారు..

# కొత్త తారల సందడి..



సినీ ఇండిస్ట్రీకి కొత్త తారలు రావడం కొత్తకాదు.. పరభాషా నటీమణులు, విదేశీ హీరోయిన్లు తెలుగుతెరపై ఎప్పుడూ కనిపిస్తూనే ఉంటారు. ఈ ఏడాది ప్రారంభం నుండి వరుసగా విడుదలైన చిత్రాలు.. రాబోయే చిత్రాలను గమనిస్తే కొత్త తారలే ఎక్కువగా కనిపిస్తున్నారు. గతేడాదిలో రష్మిక, పూజాహెగ్డే, రాశీఖన్నా, శృతిహాసన్ తదితర సీనియర్ నటీమణులు వరుసగా సినిమాలు చేశారు. ఈ ఏడాదిలో మాత్రం ఆ హవా కాస్త తగ్గింది. కొత్త తారలు వరుసగా సినిమా అవకాశాలు దక్కించుకుంటున్నారు. సంక్రాంతి బరిలో నిలిచిన 'కల్యాణం కమనీయం' చిత్రంలో సంతోష్ శోభన్ పక్కన తెలుగు ప్రేక్షకుల్ని పరిచయమైంది కన్నడ నటి ప్రియ భవానీ శంకర్. 'బుట్టబొమ్మ' చిత్రంతో హీరోయిన్‌గా వెండితెరపై మెరిసింది అనిక సురేంద్రన్. ఆ తరువాత 'అమిగోస్' చిత్రంతో ఆషికా రంగనాథ్ తెలుగుతెరకు పరిచయమైంది.

వాణిజ్య ప్రకటనల్లో నటించి మెప్పించిన సాక్షి వైద్య 'ఏజెంట్' సినిమాతో వెండితెరకు పరిచయమయ్యారు. ఇక టైగర్ నాగేశ్వరరావు చిత్రంతో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ పరిచయమవుతున్నారు. ప్రభాస్, మారుతి కాంబినేషనల్లో రాబోతున్న చిత్రంలో తమిళ నటి మాళవికా మోహనన్ తెలుగుతెరపై మెరవనున్నారు. ఎన్‌టిఆర్, కొరటాల శివ కాంబోలో రాబోతున్న చిత్రంలో బాలీవుడ్ నటి, శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ఇండిస్ట్రీకి పరిచయమవుతున్నారు.

విజయవాడలో పుట్టి పెరిగిన డింపుల్ హయతి హైద్రాబాద్ కేంద్రంగా ఆరేళ్ల క్రితమే 'గల్ఫ్' చిత్రంతో ఇండిస్ట్రీకి పరిచయమైనా గతేడాది విడుదలైన రవితేజ నటించిన 'ఖిలాడి' చిత్రం, ఈ ఏడాది రాబోతున్న గోపీచంద్ నటిస్తున్న 'రామబాణం' చిత్రాలతో వరుసగా భారీ ప్రాజెక్టుల్లో కనిపిస్తున్నారు. 'ఉప్పెన' చిత్రంతో పరిచయమైన కృతిశెట్టి కూడా ఇండిస్ట్రీకి వచ్చి నాలుగేళ్లు అయ్యింది. పెద్ద బ్యానర్, మెగా కాంపౌండ్ హీరోయిన్‌గా పరిచయ మవ్వడం ఆమె కెరీర్‌కు ప్లస్ అయ్యింది. వరుసగా భారీ ప్రాజెక్టుల్లో 'శ్యాం సింగరారు', 'బంగార్రాజు', 'ద వారియర్', 'మాచర్ల నియోజకవర్గం' 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి', 'కస్టడీ' చిత్రాల్లో దూసుకుపోతున్నారు.

'పెళ్లి సందడి' చిత్రంలో 2021లో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమయ్యారు కన్నడ నటి శ్రీలీల. ఆ తరువాత మళ్లీ రవితేజ నటించిన 'ధమాకా' చిత్రంతో మరోసారి మెరిశారు. ఇప్పుడు ఈ నటి వరుస ఆఫర్లతో బిజీగా ఉన్నారు. చిత్రీకరణ జరుపుకుంటున్న నితిన్-32 చిత్రంలో, నవీన్ పోలిశెట్టితో 'అనగనగా ఒక రాజు', ఇంకా టైటిల్ ఖరారు కాని బోయపాటి, బాలకృష్ణ సినిమాలో, పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్', మహేష్‌బాబు తదుపరి చిత్రం 'ఎస్ఎస్ఎంబి-28'లో వరుస ఆఫర్లు దక్కించుకున్నారు.మలయాళ నటి సంయుక్త 'భీమ్లా నాయక్'తో తెలుగు తెరకు పరిచయమయ్యారు. తరువాత 'బింబిసార'లో నటించినా అంతగా ఫేమ్ రాలేదు. తెలుగు స్ట్రైట్ సినిమా చేసిన ధనుష్ పక్కన 'సార్' చిత్రంలో కనిపించి ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద టౌన్‌గా నిలిచారు. ఇప్పుడు 'విరూపాక్ష' చిత్రంలో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. నందమూరి కళ్యాణ్‌రామ్ చిత్రంలో 'డెవిల్'లో కూడా ఆమె నటిస్తున్నారు. నాని 'గ్యాంగ్ లీడర్' చిత్రంతో 2019లో ఇండిస్ట్రీకి పరిచయమైన ప్రియాంక అరుళ్ మోహన్ శర్వానంద్‌తో రెండేళ్ల తరువాత 'శ్రీకారం' చిత్రంలో కనిపించారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఓజీ' చిత్రంలో అవాకాశం దక్కించుకున్నారు. హైద్రాబాద్‌లో పుట్టి పెరిగిన ఫరియా అబ్దుల్లా 'జాతిరత్నాలు'తో ఇండిస్ట్రీకి పరిచయమయ్యారు. డ్యాన్సర్‌గా, నటిగా నిరూపించుకుంటూ చిత్రసీమలో తనకంటూ ప్రత్యేకస్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

రంగస్థల నటిగా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటూ వచ్చానని చెప్పే ఈ నటి పెయింటింగ్ వేయడం, రచనలు చేయడం, ప్రయాణాలు అంటే ఇష్టమని చెబుతారు. 'జాతి రత్నాలు' తరువాత 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' చిత్రంలో కనిపించారు. రవితేజ రావణాసురలో కూడా నటించి అభిమానులను సంపాదించుకున్నారు. ఇలా ఈ ఏడాదంతా కొత్త తారలు ఇండిస్ట్రీలో వరుస అవకాశాలు పొందుతూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు సిద్ధమవుతున్నారు.

## చీరకట్టులో క్యూట్ గా జెనీలియా



గలగలా మాట్లాడుతూ క్యూట్ గా హాట్ గా మెప్పించింది జెనీలియా. టాలీవుడ్ లో చాలా కాలం స్టార్ హీరోయిన్ గా తన హవా కొనసాగించింది. బాయ్స్ చిత్రంతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన జెనీలియా.. స్ట్రైట్ గా తెలుగులో నటించిన చిత్రం సత్యం. నాజూకైన అందంతో జెనీలియా వెండితెరపై ఓ వెలుగు వెలిగింది. జెనీలియా తన పేరుతో తెలుగులో ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలు నమోదు చేసుకుంది. తెలుగులో జెనీలియా బొమ్మరిల్లు, సై, రెడీ,ఢీ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించింది. అల్లు అర్జున్, ఎన్టీఆర్, రాంచరణ్ లాంటి స్టార్ హీరోస్ సరసన స్క్రీన్ షేర్ చేసుకుంది. కానీ జెనీలియా స్టార్ హీరోల సరసన నటించిన ప్రతిసారి ఆమెకు నిరాశే ఎదురయ్యేది. హ్యాపీ, సాంబ, ఆరెంజ్ చిత్రాలే అందుకు ఉదాహరణ. బొమ్మరిల్లు చిత్రంలో హాసినిగా జెనీలియా నటనని ఎప్పటికి మరిచిపోలేం. వివాహం తర్వాత జెనీలియా సినిమాలకు గుడ్ బై చెప్పింది. కానీ ఇప్పటికి జెనీలియా కుర్ర భామలాగే ఉంటుంది. 2012లో జెనీలియా నటుడు రితేష్ దేశముఖ్ ని వివాహం చేసుకుంది. ఈ జంటకు ఇద్దరు పిల్లలు సంతానం. తాజాగా జెనీలియా అద్భుతమైన చీరలో మెరుపులు మెరిపిస్తూ ఫోజులు ఇస్తోంది. చీరకట్టులో నిండుదనంతో జెనీలియా సొగసు రెట్టింపు అయింది. చిరునవ్వులు చిందిస్తూ నిండు జాబిలిలా ఈ సీనియర్ బ్యూటీ వెలిగిపోతోంది. మల్లెపూలు జెనీలియా అందాన్ని మరింత పెంచుతున్నాయి.

## మే 12న 'భువన విజయమ్'



యలమంద చరణ్ దర్శకుడిగా రాబోతున్న డెబ్యు చిత్రం 'భువన విజయమ్'. సునీల్, శ్రీనివాస్ రెడ్డి, వెన్నెల కిషోర్, ధనరాజ్ ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషించారు. హిమాలయ స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా బ్యానర్స్ పై కిరణ్, వివిస్కే నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు. మే 12న 'భువన విజయమ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు ప్రకటించారు. గోపరాజు రమణ, రాజ్ తిరందాసు, జబర్దస్త్ రాఘవ, అనంత్, సోనియా చౌదరి, స్నేహల్ కామత్, షేకింగ్ శేషు, సత్తి పండు తదితరులు ఇందులో నటించారు.

## కాంతారా రేంజ్ లో నరకాసుర టీజర్..

### - సినిమాటోగ్రాఫర్ సెంథిల్



సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం నరకాసుర. పలాస ఫేమ్ రక్షిత్ హీరోగా నటించిన ఈ మూవీ టీజర్ విడుదల అయింది. సెబాస్టియన్ డైరెక్ట్ చేసిన చిత్రం ఇది. ఈ శనివారం నరకాసుర టీజర్ లాంచ్ జరిగింది. ఈ సందర్భంగా కోరియోగ్రాఫర్ విజయ్ యాక్షన్ డైరెక్టర్ రాబిన్ సుబ్బు మాట్లాడుతూ.. ఇక్కడికి వచ్చిన ముఖ్య అతిథులందరికీ ధన్యవాదాలు. రక్షిత్ గారితో పలాస మూవీ చేశాను. ఆ మూవీ లాగానే ఈ సినిమా కూడా చాలా పెద్ద విజయం సాధిస్తుందనుకుంటున్నాము. మాకు

ఈ అవకాశం ఇచ్చిన సెబాస్టియన్ గారికి థాంక్స్.. అన్నారు. నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ.. మా టీజర్ లాంచింగ్ కు విచ్చేసిన అతిథులకు ధన్యవాదాలు. ఈ సినిమాలోని ఆర్టిస్టులంతా అద్భుతంగా చేసారు. సెబాస్టియన్ గారు బాగా డైరెక్ట్ చేసారు. డీవోపీ నాని గారి వర్క్ చాల బావుంది. మేకింగ్ టైం లో అందరు చాల కష్టపడ్డారు. ఈ మూవీలో పార్ట్ అయిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు.. అన్నారు. హీరో రక్షిత్ తండ్రి ప్రసాద్ మాట్లాడుతూ .. ఇక్కడికి వచ్చిన అందరికీ థాంక్స్. అందరు ఎన్నో కథలు విని ఉంటారు. అలాగే ఏకలవ్యుడి కథ కూడా. ఈ సినిమా తర్వాత మీరంతా సెబాస్టియన్ అనే ఏకలవ్యుడు గురించి మాట్లాడుకుంటారు. అది ఎందుకో సినిమా చూసాక మీకె తెలుస్తుంది.. అన్నారు.

## మరోసారి మానవత్వం చాటిన 'హీరోయిన్' సంయుక్త మీనన్



సినీ నటి సంయుక్త మరోసారి మానవత్వం చాటుకున్నారు. 'విరూపాక్ష' ప్రమోషన్స్‌లో భాగంగా చిత్రబృందం ఇటీవల ఓ రియాల్టీ షోలో పాల్గొంది. సాయిధరమ్ తేజ్-సోనియాసింగ్, సంయుక్త-రవికృష్ణ బృందాలుగా పాల్గొనగా, సంయుక్త-రవికృష్ణ టీమ్ స్కూటీని గెలుపొందింది. సాయిధరమ్ తేజ్ మాట ప్రకారం సింగిల్ ఫేరెంట్ ఉన్న వారికి తాను గెలుచుకున్న బైక్‌ను ఒకరికి ఇచ్చేశారు. మరొకరికి కొత్త స్కూటీ తానే స్వయంగా కొనిస్తానని మాటిచ్చారు.

## రాజానగరంలో ఉగ్రం సినిమా సందడి



వచ్చే నెల 5వ తేదీన షైన్ స్క్రీన్ బ్యానర్ పై విడుదల కానున్న ఉగ్రం సినిమా ప్రమోషన్ కు ప్రముఖ హీరో అల్లరి నరేష్, హీరోయిన్ మిర్న మీనన్, డైరెక్టర్ విజయ్ ఐ.ఎస్.టి.ఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సందడి చేసారు. ఈ సినిమా డైలోగ్స్, సాంగ్స్ తో విద్యార్థులు కేరింతలు కొట్టారు. హీరో నరేష్ మాట్లాడుతూ యాక్షన్ థ్రిల్లర్ తో కుటుంబ సభ్యులతో కలసి సినిమా చూడవచ్చువన్నరు. హీరోయిన్ మిర్న మీనన్ మాట్లాడుతూ ఏంతో కష్టపడి తీసిన సినిమా అని విజయవంతం చేయాలని కోరారు. దీనిలో కళాశాల చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్,ఎఓ మరియు స్టాఫ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ఉత్కంఠపోరులో చెన్నైపై పంజాబ్ విజయం



గత మ్యాచ్‌లో లఖ్‌నవూపై ఘోరంగా ఓటమిపాలైన పంజాబ్ కింగ్స్ తిరిగి పుంజుకుంది. ఆదివారం చెన్నైతో ఉత్కంఠపోరులో పంజాబ్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై.. ఓపెనర్ డేవాన్ కాన్వే (92లిబీ 52 బంతుల్లో 16 ఫోర్లు, 1 సిక్స్) దంచికొట్టడంతో భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో సీఎస్కే నాలుగు వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. చివరి ఓవర్లో ఆఖరి రెండు బంతులను ధోనీ (13లిబీ 4 బంతుల్లో) సిక్సర్లుగా మలిచాడు. రుతురాజ్ గైక్వాడ్ (37బీ 31 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. శివమ్ దూబె (28బీ 17 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. రవీంద్ర జడేజా (12బీ 10 బంతుల్లో), మొయిన్ అలీ (10బీ 6 బంతుల్లో 2 ఫోర్లు) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్, సామ్ కరన్, రాహుల్ చాహర్, సికిందర్ రజా ఒక్కో వికెట్ పడగొట్టారు.ధోని సేన నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలో దిగిన పంజాబ్ చివరి వరకూ పోరాడింది.

## ఆరేళ్లకే తన నటనతో ఏడిపించి.. ఇప్పుడు నందినిగా మెప్పించి...

# ఎవరీ సారా అర్జున్?



నందిని .. గతేడాది నుంచి ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులను బాగా ఆకర్షించిన పాత్ర పేరు ఇది. మణి రత్నం కలల ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన 'పొన్నియిన్ సెల్వన్' లో ఐశ్వర్యారాయ్ బచ్చన్ పోషించిన పాత్రే ఇది. 'పొన్నియిన్ సెల్వన్' అనే కథ మొదలు కావ డానికి కీలకమైన ఈ పాత్రలో ఐశ్వర్య అదరహో అనేలా నటిం చారు. అయితే, ఆమెకు ఏమాత్రం తీసి పోకుండా ఆమె చిన్నప్పటి పాత్రలో నటించి ప్రేక్షకుల మన్ననలు అందు కుంది బాలనటి సారా అర్జున్. ఇందులో ఆమె నటన చూశాక.. ఈ పాప ఎవరు? ఆమె గతంలో ఏమైనా సినిమాల్లో నటించిందా? అని సినీ ప్రియులు సెర్చ్ చేస్తున్నారు.



# దేశానికి నూతన గతిశక్తి యువతే

## - కష్టం వెనుక అపార అవకాశాలు ఉంటాయి
## - సృజనాత్మక ఆలోచనలే పెట్టుబడి




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** దేశానికి నూతన గతిశక్తిగా యువతరం నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఏయూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ఉద్యోగ విజయోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలు వ్యక్తి ప్రగతిని నిర్దేశిస్తాయన్నారు. మానవ సంబంధాలను పెంపొందించేవిగా ఆర్ట్స్ కోర్సులను చెప్పవచ్చునన్నారు. విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ఎంతో దూరదృష్టితో ఆర్ట్స్ కోర్సులతో వర్సిటీని స్థాపించారన్నారు. మీరు పొందిన విద్య, మీ తెలివితేటలు మీలో అహం(ఇగో)ని పెంచకూడదన్నారు. సృజనాత్మక ఆలోచనలతో అంకుర పరిశ్రమలను స్థాపించాలని, వీటికి అవసరమైన సంపూర్ణ మార్గదర్శకం వర్సిటీ పరంగా అందిస్తామన్నారు. వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, మనకు ఎదురయ్యే ప్రతీ సమస్య వెనుక ఒక అవకాశం ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ప్రతీ రోజు తల్లిదండ్రులతో మాట్లాడాలని విద్యార్థులకు సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ దేశానికి ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ ఎంతో అవసరమన్నారు. విలువల్లో రాజీ పడకుండా, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో గత నాలుగు సంవత్సరాలుగా అభ్యసనానికి అనువైన వాతావరణాన్ని కల్పించడం జరిగిందన్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ ప్రతిభావంతులైన యువతే ప్రపంచానికి గర్వకాణంగా నిలుస్తారన్నారు. తల్లిదండ్రుల విలువ తెలుసుకుని మసలుకోవాలని హితవు పలికారు. ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ మాట్లాడుతూ మంచి సాంప్రదాయానికి ఏయూ శ్రీకారం చుట్టిందన్నారు. వర్సిటీ అభివృద్ధిని, నవ్య ఆలోచనలతో పనిచేస్తున్న విధానాన్ని ప్రజానీకం ఆసక్తిగా చూస్తోందన్నారు. ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు మాట్లాడుతూ రికార్డు స్థాయి వేతనాలలో ఉద్యోగాలను తమ కళాశాల విద్యార్థులు సాధించారన్నారు. ఆర్ట్స్ కోర్సులు చదివే విద్యార్థులు అధికంగా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించే దిశగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి వి.ఆర్ రెడ్డి తదిరతులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించి, విద్యార్థులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసారు.

అనంతరం కళాశాలకు చెందిన 202 మంది విద్యార్థులకు 350కిపైగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. త్వరలో 20కిపైగా సంస్థలు నియామకాలు జరపడానికి రానున్నాయని, మరికొన్ని సంస్థలు ఎంపిక అయిన విద్యార్థుల జాబితా పంపవలసి ఉందని, ఉద్యోగాల సంఖ్య మరింత పెరుగుతుందని ప్లేస్‌మెంట్ అధికారి తెలిపారు.

# అంగరంగ వైభవంగా అన్నవరం సత్తెన్న కళ్యాణం



అన్నవరం(విజయభాను) న్యూస్.కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ సత్యదేవుడి దివ్య కల్యాణం సోమవారం రాత్రి రత్నగిరిపై అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ స్వామివారి కళ్యాణం సందర్బంగా ప్రభుత్వం తరపున దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు. సత్యన్నారాయణ,ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ కుటుంబ సమేతముగా విచ్చేసి శ్రీ స్వామి,అమ్మవార్లకు పట్టు వస్త్రములు సమర్పించారు.అనంతరం శ్రీ స్వామి,అనంతలక్ష్మి అమ్మవారిని పరిణయమాడిన వేళ భక్తులు పరవశించారు. మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు,సుగంధభరిత పుష్ప పరిమళాలతో రత్నగిరి దివ్యక్షేత్రం కల్యాణ శోభను సంతరించుకుంది. కల్యాణోత్సవాలలో భాగంగా ఉదయం అంకురార్పణతో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం నాందీదేవత పఠనం నిర్వహించిన అర్చకస్వాములు ధ్వజారోహణం చేసి గరుడ ద్విభాగం ఎగురవేసి స్వామి కల్యాణానికి ముక్కోటి దేవతలను ఆహ్వానించారు. రాత్రి 7 గంటలకు బాజాభజంత్రీలు వేదమంత్రాల నడుమ నవవరుడైన సత్యదేవుడు వెండి గరుడ వాహనంపై,దేవేరి అనంతలక్ష్మి సత్యవతీదేవి వెండి గజవాహనంపై గ్రామోత్సవం జరుపుకుని రాత్రి 9 గంటలకు కల్యాణవేదిక వద్దకు చేరుకున్నారు.సర్వశిల్పా కళాశోభితమై వివిధ పరిమళ పుష్పాలతో విద్యుద్దీప అలంకరణతో సర్వాంగసుందరంగా అలంకరించిన వార్షిక కల్యాణవేదికపై స్వామి,అమ్మవార్లను వెండి సింహాసనం పై కొలువు దీర్చి అర్చకస్వాములు కల్యాణ తంతుకు శ్రీకారం చుట్టారు.వార్షిక కళ్యాణ వేదికపై నవదంపతులు సత్యదేవుడు, దేవేరి అనంతలక్ష్మి సత్యవతీదేవి ఆశీనులు కాగా పక్కనే ఉన్న మరోవేదికపై పెండ్లిపెద్దలైన సీతారాములు ఆశీనులయ్యారు. ప్రధానార్చకులు కోట శ్రీను, ఇంద్రగంటి నరసింహమూర్తి ఆధ్వర్యంలో వైదిక బృందం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం తదితరపూజలను చేసి కన్యావరుణలు జరిపారు. ఈసందర్భంగా దేవేరి అనంతలక్ష్మి అమ్మవారితో మంగళగౌరీపూజను చేశారు. స్వామి,అమ్మవార్ల వంశవృక్షాన్ని వివరించే ప్రవరను వేదపండితులు పఠించారు. ద్విజత్వాన్ని ప్రసాదించే సువర్ణ యఙ్ఞపవీతాన్ని మంత్రపూర్వకంగా స్వామికి అలంకరింపజేశారు.శ్రీచరణుని పాదాలను పవిత్రజలంతో కడిగి పాదప్రక్షాళన కార్యక్రమం జరిపారు.మదుపర్కప్రాశన జరిపి మదుపర్కాలను స్వామికి ధరింపజేశారు.చతుర్వేద పండితులు దేశ కాలమాన పరిస్థితులు వివరించే మహాసంకల్పాన్ని చెప్పి చూర్ణికమంత్రాలు పఠించారు. సుముహూర్తవేళ భక్తరక్షణలో ఒకరికొకరు బాసటగా ఉండాలంటూ జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని స్వామి,అమ్మవార్లు ఒకరి శిరస్సుపై మరొకరు ఉంచారు.అమ్మవారికి దివ్యతేజస్సు ప్రసాదించే యుగచ్ఛిద్రాభిషేకం నిర్వహించారు.భక్తజన గోవిందనామ స్మరణ నడుమ స్వామి,అమ్మవారి మెడలో మూడుముళ్లు వేశారు.భక్తజన నేత్రానందంగా స్వామి,అమ్మవార్లు ఒకరి తలపై మరొకరు మంచిముత్యాలను తలంబ్రాలుగా వేసుకున్నారు. పట్టుపీతాంబరాలు, విశేష ఆభరణాలతో నుదుట కల్యాణతిలకం





బుగ్గనచుక్కతో స్వామి,అమ్మవార్లు దివ్యతేజస్సుతో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం కల్యాణ అక్షింతలు,ఈ ఏడాది నూతనంగా ప్రవేశపెట్టిన బూరె, పులిహొర ప్రసాదాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా భక్తులకు అందజేశారు.వైదిక కార్యక్రమాలను చామర్తి. కన్నబాబు తదితరులు నిర్వహించగా కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్,ఏసి రమేష్ బాబు,పిఆర్వో కృష్ణారావు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.శ్రీ స్వామివారి దివ్య కళ్యాణోత్సవాలలో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పీ లలితా కుమారి,ప్రత్తిపాడు సిఐ కిషోర్ బాబు ఆద్వర్యంలో స్థానిక ఎస్సై శోభన్ కుమార్,అడిషనల్ ఎస్సై అజయ్ బాబు లు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

# తమ సంఘం ఏ పార్టీకి అనుకూలం కాదు

## - జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బీర్ కుమార్ స్వామి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): బీసీలకు రాజ్యాధికారాన్ని ఇచ్చే పార్టీకి మాత్రమే తమ సంఘం మద్దతిస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా శాఖ అధ్యక్షులు డబ్బీర్ కుమార్ స్వామి తెలిపారు తమ సంఘం ఏ పార్టీకి చెందింది కాదని కేవలం బీసీల హక్కుల సాధన కోసం మాత్రమే పనిచేస్తుందని స్పష్టం చేశారు. నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో డబ్బీర్ కుమార్ స్వామి మాట్లాడుతూ తమ సంఘం ఏ పార్టీకి అనుకూలం కాదని తేల్చి చెప్పారు. కొంతమంది బీసీ నాయకులు ఎంతో బలమైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఓ పార్టీకి అనుకూలమంటూ తప్పుడు ప్రచారాన్ని సాగిస్తున్నారని మండిపడ్డారు. ఆ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. బీసీల హక్కుల సాధన సమస్యల పరిష్కారానికి తమ సంఘం రాజీలేని పోరాటం సాగిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వర్షాకాల సమావేశాల్లో మహిళా బీసీ బిల్లు, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.మోడీ సర్కార్ జాప్యం చేయకుండా బీసీ జనగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను వర్తింపజేయాలన్నారు. ఈ విషయమై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కుమార్ స్వామి తెలిపారు. మోడీ సర్కార్ బీసీలకు అన్యాయం చేస్తే ఆ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈనెల 5న రాజమండ్రిలో జరిగే సంఘం జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతాయని చెప్పారు. ఈ సమావేశాలకు ఉత్తరాంధ్ర నుండి బీసీ నాయకులు హాజరవుతున్నామని చెప్పారు. ఇందుకోసం ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో పర్యటించి పెద్ద సంఖ్యలో బీసీలు హాజరయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వారణాసి అన్నాజీ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఒమ్మి ఈశ్వరి యాదవ్ లు మాట్లాడుతూ తమ సంఘం బీసీల అభ్యున్నతి కోసమే పని చేస్తుందని స్పష్టం చేశారు. అయితే కొంతమంది నాయకులు తమ సంఘం ఓ పార్టీకి అనుకూలమైందని ప్రచారం చేయడాన్ని ఖండించారు. కొంతమంది బీసీ నేతల్లో అనైక్యత సృష్టించిన లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాజమండ్రిలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తమ సంఘం భవిష్యత్తులో అనుసరించే కార్యాచరణ ప్రణాళికను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపద్యక్షురాలు నక్క పద్మ,జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉద్దండ్రావు వెంకటగిరి, యువజన విభాగం మహిళ ప్రధాన కార్యదర్శి ఆశపు శిరీష, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి లు అనురాధ, లక్ష్మీ, ఆనంద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అనుబంధ కమిటీలను త్వరితగతిన నియమించండి

## అనుబంధ విభాగాల అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : పార్టీని బలోపేతం చేసే దిశగా అనుబంధ విభాగాల నిర్మాణం జరగాలని తదనుగుణంగా ప్రతీ ఒక్క అనుబంధ విభాగం అధ్యక్షుడు జిల్లా కమిటీని నియమించుకోవాలని విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు సూచించారు. మంగళవారం మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో జరిగిన అనుబంధ విభాగాల అధ్యక్షుల సమావేశంలో పంచకర్ల మాట్లాడుతూ పార్టీ జిల్లా అ ఈ కమిటీలో సామాజికంగా అన్ని వర్గాలకు సమప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గం నుంచి జిల్లా కమిటీలో ప్రాతినిధ్యం వహించే విధంగా ఉండాలని తెలియజేసారు. ఈ కమిటీ నియామకాలు ఈ నెల 5వ తేదీకి పూర్తి చేసి జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కృపా జ్యోతి (మహిళా విభాగం), బొండా ఉమ మహేష్ (ఐ.టి విభాగం), నమ్మి లక్ష్మణ్ రావు (విద్యార్థి విభాగం), మాన్యాల శ్రీనివాస్ (బి.సి విభాగం), బోని శివ రామ కృష్ణ (ఎస్.సి విభాగం), పెంద్ర అప్పన్న (ఎస్.టి విభాగం), కే.వి.బాబా (మైనార్టీ విభాగం), కలిదండి బద్రినాద్ (వై.యస్.ఆర్ ట్రేడ్ యూనియన్ ) , వానపల్లి ఈశ్వర్ రావు (వాణిజ్య విభాగం), వంకాయల మారతి ప్రసాద్ (వై.యస్.ఆర్ సేవాదళ్), బయ్యవరపు రాధ (సాంస్కృతిక విభాగం), అబిదేపల్లి రవి బాబు (క్రిస్టియన్ మైనార్టీ విభాగం), డా వక చంద్ర శేఖర్ రెడ్డి (వైద్య విభాగం) తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బలవన్మరణాలతో భవిత అంధకారం

## *- బాలల హక్కుల కమిషన్*



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): రాష్ట్రంలోని వివిధ పరీక్ష ఫలితాలు వెలువడిన తరువాత కొంతమంది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు బలవన్మరణాలుకు పాల్పడుతుండడం విచారకరమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యుడు గొండు సీతారాం అన్నారు.మంగళవారం ఎంవిపి.కోలనీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు వెలువడిన నాటి నుండి నేటి వరకు 11 మంది విద్యార్థులు,ఒక కుటుంబ సభ్యురాలు బలవన్మరణాలకు పాల్డడడంపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రైవేటు,కార్పొరేటు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు మార్కులే శరణ్యం,మెరుగైన ర్యాంకులు,ఫలితాలే జీవిత దిక్సూచిలాంటి ఒత్తిడి విద్యా విధానాలే ఈ బలవన్మరణాలకు నాంది పలుకుతున్నట్లు ఇటీవల కొన్ని నివేదికలు బహిర్గతం చేస్తుండడం ఆవేదన కలిగిస్తోందని అన్నారు,అలాగే కొన్ని ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియాల్లో ఇటువంటి మరణాలపై వార్తలకు,ఫోటోల ప్రచురణకు ప్రాధాన్యతనివ్వడం వల్ల మరింత మంది విద్యార్థుల లేత హృదయాలను ఆత్మహత్యల వైపు ప్రభావితమయ్యే అవకాశాలు ఎక్కువ శాతమన్నారు,దీనిని తగ్గించేందుకు మీడియా మిత్రులు సమాజానికి చేయూతనిచ్చి సహకరించాలని అన్నారు. తల్లిదండ్రులు,సమాజం గుర్తుంచుకోవాలని అన్నారు,విద్యార్థులతో అన్ని యాజమాన్యాలు స్నేహపూర్వక వాతావరణం గల మనోధైర్యం కల్పించాలని తోటి విద్యార్దులు ఉన్నపుడు హెచ్చు తగ్గులు మార్కులపై హేళన చేయడం,కించపరిచే విధంగా మాట్లాడటం చేయకూడదని,చెడు స్నేహాలు,అలవాట్లు జోలికి పోకుండా ఉండేందుకు నిరంతరం పిల్లలను మంచి వాతావరణంలో పర్యవేక్షణ చేయాలని సూచించారు,పిల్లలు యొక్క బలం, బలహీనతలు, అవకాశాలు, అవరోధాలు గుర్తించి వాటి తెలియచేస్తూ దీని ద్వారా ఒత్తిడిని జయించే విధంగా తయారు చేయాలని సూచించారు,ముఖ్యంగా అధిక శాతం మార్కులు సాధనే జీవిత ధ్యేయం కాదన్న నగ్న సత్యాన్ని అందరూ గ్రహిస్తే మంచిదన్నారు,మరి కొద్ది రోజుల్లో పదో తరగతి పరీక్ష ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో బలహీన,వెనుకబడి ఉన్న వున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులు,పాఠశాలల యాజమాన్యాలు మానసిక స్థైర్యం, ధైర్యం కల్పించేలా చర్యలు చేపట్టి బలవన్మరణాలు వైపు దృష్టి మరల్చకుండా సహాయ సహకారాలు అందించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు

# రోడ్డు అభివృద్ధి పనులను పూర్తి చేయండి

## - జీవిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహా విశాఖ నగరంలో 15వ ఆర్థిక నిధులతో జివిఎంసి చేపట్టిన పలు రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జివిఎంసి ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జోన్-2, వార్డు నెంబర్ 12లో గల బిఆర్టిఎస్ రోడ్డు సాయిబాబా దేవాలయం నుండి చిన్నగదిలికి వెళ్లే రోడ్డు నందు జరుగుచున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టి, జరుగుచున్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూపరెంటెండింగ్ ఇంజనీర్(ప్రాజెక్ట్స్) గోవిందరావును కమిషనర్ ఆదేశించారు. సాయి బాబా దేవాలయం నుండి చిన్నగదిలికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ లతో పాటు, రోడ్డు మధ్య విభాగినిలను కూడా ఏర్పాటు చేసి రోడ్డును నిర్మించాలన్నారు. అవసరమైన చోట కల్వర్టు నిర్మాణం చేసి, గ్రీన్ ఫెన్సింగ్ వేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆ వార్డులో రోడ్లపై వ్యర్థాలను గమనించిన కమిషనర్ 12వ వార్డులో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ సరిగా ఎందుకు జరగడం లేదని శానిటరీ ఇన్స్పెక్టర్ ను నిలదీశారు. ఇక పై రోడ్లపై, డంపర్ బిన్నుల వద్ద వ్యర్థాలు కనిపించకూడదని, ప్రతి రోజూ ప్రతి ఇంటి నుండి శత శాతం వ్యర్థాల సేకరణ జరగాలని కమిషనర్ ఆదేశించారు.

అనంతరం విశాఖ నగరంలో రుషికొండకు సమీపాన ఐటీ హిల్-4 నందు ఈ నెల 3వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆదాని గ్రూపు యొక్క ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ అండ్ టెక్నాలజీ బిజినెస్ పార్క్ నకు భూమి పూజ చేయనున్నందున, అక్కడ రోడ్లను, వేదికను, భూమి పూజ ఏర్పాట్లను, హిల్-3 వద్ద హెలిపాడ్ ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. వేదిక వద్ద జరుగనున్న కార్యక్రమ వివరాలను అక్కడ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు కేటాయించిన విధులను, వేదిక వద్ద అవసరమగు ఏర్పాట్లను, పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉండేటట్లు విధులను నిర్వర్తించాలని జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వి సన్యాసిరావు, వై శ్రీనివాసరావులను, పర్యవేక్షక ఇంజినీర్లు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి లను కమిషనర్ ఆదేశించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com